# రంగం ఏదైనా.. భారతీయులదే విజయం

మొదటి పేజి తరువాయి

దావోస్‌లో రెండోరోజు సీఎం చంద్రబాబు పర్యటిస్తున్నారు. సదస్సులో పారిశ్రామిక వేత్తలతో వరుస భేటీలు అవుతున్నారు. సీఐఐ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. వంద దేశాల్లో తెలుగు ప్రజల సేవలు అందిస్తున్నారని చెప్పారు. గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగే సత్తా ఉందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఏపీ విధానమన్నారు. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఫ్యూయల్ రంగంలో అగ్రగామిని చేస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలిపారు.ఏపీలో రెండో తరం సంస్కరణలు ప్రారంభించామని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా భారత్, ఏపీ పారిశ్రామికవేత్తలు ఉన్నారని అన్నారు. ప్రపంచ వేదికపై భారతీయులు గొప్పగా రాణిస్తున్నారని ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ 2047 దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. 2047 నాటికి భారత్ నెంబర్ వన్‌గా మారుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## దావోస్ పర్యటనలో తెలంగాణ ప్రభుత్వం తొలి ఒప్పందం

మొదటి పేజి తరువాయి

యూనిలివర్ కంపెనీ గ్లోబల్ సీఈవోతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు విజయవంతమయ్యాయని తెలంగాణ ప్రతినిధుల బృందం తెలిపారు. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసిందని చెప్పారు. తెలంగాణలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రపంచ దిగ్గజ సంస్థ యూనిలీవర్ ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నారు. కాగా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనవరి 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోస్‌లో పర్యటించనున్నారు. ఆయన వెంట మంత్రి శ్రీధర్‌బాబు ఉంటారు. సింగపూర్‌లో స్కిల్ యూనివర్సిటీతో ఒప్పందాలు చేసుకుంటారు. దాంతోపాటు.. పలు సంస్థలతో పెట్టుబడులపై సంప్రదింపులు జరుపుతారు. దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫ్ సందర్భంగా ప్రవాస భారతీయులతో భేటీకానున్నారు. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలను రూపొందించినట్లు తెలుస్తోంది.

## జీహెచ్ఎంసీ మేయర్‌కు పదవి గండం..

## బీఆర్ఎస్ కీలక నిర్ణయం

ఈ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా బీఆర్ఎస్‌లోని పలువురు ఎమ్మెల్యేలతోపాటు ఆ పార్టీ అగ్రనేతలు సైతం హస్తం గూటికి చేరారు.

### ఆసుపత్రి నుంచి సైఫ్ అలీ ఖాన్ డిశ్చార్జ్

అలా బీఆర్ఎస్ పార్టీకి కేకేతోపాటు ఆయన కుమార్తె, మేయర్ జీ విజయలక్ష్మీ రాజీనామా చేసి... హస్తం పార్టీకి స్నేహ హస్తం అందించారు. ఈ నేపథ్యంలో మేయర్ జీ విజయలక్ష్మీపై అవిశ్వాసం పెట్టేందుకు బీఆర్ఎస్ కసరత్తు చేపట్టింది. అదీకాక ఈ ఏడాది చివరకు జీహెచ్ఎంసీ కౌన్సిల్ పదవి కాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో మళ్లీ జీహెచ్ఎంసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. దీంతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లి తన సత్తా చాటాలని బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వం సంకల్పించింది. మరోవైపు గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేవలం రెండు డివిజన్లను మాత్రమే గెలుచుకొంది. కానీ రేవంత్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. వారి సంఖ్య19కి చేరింది. మరోవైపు ఈ ఏడాది చివరల్లో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించాలని సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మంగా అడుగులు వేస్తున్నారు. ఇంకోవైపు గతేడాది మే, జూన్ మాసాల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సైతం కాంగ్రెస్, బీజేపీలు సరి సమానంగా ఎంపీ స్థానాలను గెలుచుకొన్నాయి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు సైతం దక్కలేదు. అలాగే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సైతం మేయర్ పీఠం హస్తగతం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పక్కా ప్రణాళిలతో సిద్దమవుతోన్నారు.

## రాష్ట్రపతి భవన్ లో అందమైన పూల చెట్లతో కూడిన అమృత్ ఉద్యాన్

వారంలో ఆరు రోజుల పాటు సందర్శించవచ్చని, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య సందర్శకులు రావొచ్చని వివరించారు. రాష్ట్రపతి భవన్ లో 15 ఎకరాల్లో ఈ సుందరమైన పూదోట ఉంటుంది. ఇందులో కోలియస్, సెలోషియా, ట్యూబరోస్ తదితర అనే రకాల పూల మొక్కలు, అరుదైన మొక్కలను ఉంటాయి. వీటిలో శీతాకాలంలో పుష్పించే కొన్ని మొక్కలతో ప్రస్తుతం అమృత్ ఉద్యాన్ కనులవిందు చేస్తోంది. కాగా, ఈ గార్డెన్ ను సందర్శించే ప్రజల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్ నుంచి గేట్ నెం.35 వరకు ప్రతి 30 నిమిషాలకు బస్సు సర్వీసులు నడుస్తాయి. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ షటిల్ బస్ సర్వీసులు అందుబాటులో ఉంటాయి. కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరి 5వ తేదీ నాడు అమృత్ ఉద్యాన్ మూసి ఉంచుతారు. ఆ రోజున సందర్శకులను అనుమతించరు. ఫిబ్రవరి 20, 21న రాష్ట్రపతి భవన్ లో సందర్శకుల సమావేశం కారణంగా ఉద్యానవనం మూసి ఉంచుతారు. మార్చి 14న హెూలీ పండుగ సందర్భంగా కూడా ఈ గార్డెన్ ను సందర్శించేందుకు అనుమతించరు.

## హిందూపురంలో జాతీయ భద్రతా వారోత్సవాలు

ప్రాణం పోతే మళ్లీ వస్తుందా... అందుకే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి బైకులు నడపాలి అని సూచించారు. అలాగే... కార్లు నడిపేవాళ్లు సీట్ బెల్టులు పెట్టుకోవాలని అన్నారు. "రోడ్డు ప్రమాదాల కారణంగా ఎంతోమంది చనిపోతుంటారు. కొన్నిసార్లు మన తప్పు ఉండకపోవచ్చు... కొన్నిసార్లు మనదే తప్పు అయ్యుండొచ్చు... ప్రమాదం ఎట్నుంచి వస్తుందో తెలియదు... కాబట్టి వాహనదారులు డ్రైవింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలి. ఇటీవల సోషల్ మీడియా ఫాలోయింగ్ కోసం బైకులపై స్టంట్లు చేస్తున్నారు. ఒకరిని చూసి మరొకరు అనుకరిస్తున్నారు. లైకుల కోసం బైకులపై ఫీట్లు చేయడం సరికాదు. జీవితం చాలా విలువైనదన్న విషయాన్ని అందరూ గుర్తించాలి. రోడ్డుపై వెళ్లేటప్పుడు ఎక్కడా నిబంధనలు అతిక్రమించవద్దు... బాధ్యత గల పౌరులుగా నడుచుకోండి" అని బాలకృష్ణ హితవు పలికారు.

## నిందితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తారా?

నీతులు చెప్పినవారే నిందితుడికి చెక్ అందించారన్నారు. 'వైసీపీ ప్రభుత్వ హయంలో ఎ-2గా ఉన్న వ్యక్తిపై తప్పుడు కేసులు పెట్టారంటున్నారు.. ఇప్పుడు ప్రభుత్వం మీదే కదా.. ఆ అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని' ప్రశ్నించారు. జైలుకు వెళ్లి వచ్చిన వ్యక్తికి ప్రభుత్వ ధనాన్ని ధారాదత్తం చెయ్యటం మంచిదికాదన్నారు. ఇలాంటి చర్యలతో సమాజానికి ఎటువంటి సందేశం ఇస్తున్నారో చెప్పాలన్నారు. అలాగే వ్యవ సాయానికి అవసరమయ్యే ఎరువులు జిల్లాలో అందుబాటులో లేవని, ప్రైవేట్ వ్యాపారులు అధిక ధరలకు అమ్ముతున్నారన్నారు. దీనిపై ప్రభుత్వం దృష్టిసారించాలన్నారు. తిరుపతి, బుడమేరు ఘటనలు ఖచ్చితంగా ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. ప్రధాని మోదీ విశాఖ పర్యటనలో కూడా స్టీల్‌ప్లాంట్ కోసం ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇటీవల విడుదల చేసిన బకాయిలు పాతవి కాదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరునెలల బకాయిలని స్పష్టం చేశారు. చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతం కావాలని రాష్ట్రంలో పౌరుడిగా కోరుకుంటున్నానన్నారు. చీపురుపల్లి నియోజకవర్గానికి తానే ఇన్‌చార్జినని, బొత్స సందీప్ డాక్టరుగా బిజీగా ఉన్నారన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడి నియామకం పై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి ...!

**జిల్లా అధ్యక్షుడు అడ్డురి శ్రీ రామ్ కు విశ్వహిందూ పరిషత్ .... ఆరెస్సెస్ఎందుకు దూరం పెట్టారు ?**

**ఆంధ్ర రాష్ట్ర రాజధాని జిల్లాలో ఒకటైన ఎన్టీఆర్ జిల్లా రాష్ట్ర రాజకీయాలకు కీలకం**




అమరావతి ,(ఎన్టీఆర్ జిల్లా) ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గా రెండవసారి అడ్డురి శ్రీరామ్ ఏకగ్రీవ ఎన్నికపై ఎన్నో అనుమానాలు బీజేపీ శ్రేణుల్లో వ్యక్తమవుతున్నాయి ??అడ్డురిశ్రీరామ్ పై యావత్ ఎన్టీఆర్ జిల్లా కరుడుకట్టిన బీజేపీ శ్రేణుల్లో వ్యతిరేకత తోపాటు బీజేపీ కి బ్యాక్ బోన్ అయినటువంటి విశ్వహిందూ పరిషత్ ...ఆరెస్సెస్ రెండు టీం లుకూడా బలంగా నే వ్యతిరేకిస్తున్నాయి అనేది విశ్వసనీయవర్గాల ద్వారా సమాచారం. గతంలో అడ్డురిశ్రీరామ్ ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడుగా నియామకం తరువాత పూర్తిస్థాయిలో గ్రౌండ్ స్థాయి అంటే డివిజన్ స్థాయినుండి పార్టీని బలోపేతం చేయటంలో గాని ...కమిటీల నియామకంలోగాని పూర్తిస్థాయిలో విఫలమయ్యారు అనేది కరుడుకట్టిన బీజేపీ శ్రేణుల మాట . అదే విధముగా బూత్ కన్వీనర్ల నియామకం గాని ,మండల అధ్యక్షుల నియామకంగాని పూర్తిస్థాయిలో జరగలేదనేది విమర్శలు వున్నాయి ..అదే జరిగివుంటే 42రెండు మండలాల్లో వున్నా ఎందరో బీజేపీ శ్రేణులు జిల్లా అధ్యక్షుడి పదవికోసం ఎందుకు ముందుకు రాలేదు ...వారు ఆశించిన మంత్ర దండోపాయం చేసారా ...బడాబాబుల అండతో అడ్డురిశ్రీరామ్ కు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు పదవి వరించిందా అనేది విమర్శలు వెలువెత్తుతున్నాయి ..ఏదిఏమైనప్పటికీ బీజేపీ శ్రేణులు ఇప్పటికే ఫ్యాక్సుల ద్వారా ..మెయిల్స్ ద్వారా అడ్డురిశ్రీరామ్ ఎన్నికపై బీజేపీ అధిష్టానానికి ఫిర్యాదులు చేయటం గమనార్హం అదేవిధముగా అడ్డురిశ్రీరామ్ సామాజివర్గం ఎడ్యుకేషన్ సొసైటీ ఎన్నికలో తన కుటుంబసభ్యుడుని తన సామాజికవర్గం వారే ఓడించటం ఒక చర్చనీయమైన అంశంగా మారింది అసలు విషయానికి వస్తే అక్కడ జరిగిన ఎన్నికల్లో ఓట్లు మొత్తం 150 ?అయితే అడ్డురిశ్రీరామ్ కుటుంబానికి పడిన ఓట్లు 15 ?అనేది కూడా బీజేపీ శ్రేణుల్లో విమర్శలు వున్నాయి ఏదిఏమైనప్పటికీ ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఏకగ్రీవం బీజేపీ కి మేలుచేస్తుందా ..లేక ఇతరపార్టీలకు మేలుచేసే విధముగా ఏకగ్రీవఎన్నిక కార్యక్రమం జరిగిందా అనేది కొందరు బీజేపీ శ్రేణులమాట ఏదిఏమైనప్పటికీ బీజేపీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచిచూద్దాం.

# జనసైనికులకు అధిష్టానం వార్నింగ్..

మొదటి పేజి తరువాయి

కూటమి ప్రభుత్వంలో టీడీపీ నుంచి చంద్రబాబు నాయుడు సీఎంగా, పవన్ కళ్యాణ్ జనసేన నుంచి డిప్యూటీ సీఎంగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అజెండాగా కూటమి పార్టీలు పనిచేస్తున్నాయి. ఈ క్రమంలో మంత్రి నారా లోకేశ్‌ను డిప్యూటీ సీఎంను చేయాలంటూ కొంతమంది టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. పార్టీలో కొంతమంది నాయకుల ఆకాంక్షను బయటపెట్టినప్పటికీ.. వైసీపీ దీనిపై దుష్ప్రచారం మొదలుపెట్టింది. పవన్ కళ్యాణ్‌ను కాదని లోకేశ్‌ను డిప్యూటీ సీఎం చేయాలనే ఆలోచనతో టీడీపీ ఉందనే ఓ విష ప్రచారాన్ని మొదలుపెట్టింది. దీంతో స్పందించిన టీడీపీ హైకమాండ్ ఈ అంశంపై నాయకులేవరూ మాట్లాడవద్దని ఆదేశించింది. మరొవైపు టీడీపీ నాయకుల ప్రకటనలపై జనసేన నేతలు పెద్దగా స్పందించనప్పటికీ అక్కడక్కడ కొందరు నాయకులు తమ నాయకుడు పవన్ కళ్యాణ్‌ను సీఎంగా చూడాలనుకుంటున్నామంటూ మాట్లాడటం ప్రారంభించారు. రెండు పార్టీల నాయకుల వ్యాఖ్యల్లో పెద్దగా తప్పులేనప్పటికీ.. ప్రజలు దీనిని తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉందనే ఉద్దేశంతో ఈ వ్యాఖ్యలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని టీడీపీ, జనసేన అధిష్టానం నిర్ణయించింది. దీంతో జనసేన నాయకులు డిప్యూటీ సీఎం అంశంపై ఎలాంటి కామెంట్స్ చేయవద్దని శ్రేణులకు జనసేన అధిష్టానం ఆదేశాలు జారీచేసింది. ఎవరైనా హైకమాండ్ ఆదేశాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది.

జనసైనికులకు ఆదేశాలు..

లోకేశ్‌ను డిప్యూటీ సీఎంగా చేయాలనే వ్యాఖ్యలపై కానీ, సీఎం,




డిప్యూటీ సీఎం పదవులకు సంబంధించిన అంశాలపై జనసైనికులు బహిరంగంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని జనసేన అధిష్టానం తమ శ్రేణులకు సూచించింది. పార్టీ ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలని పేర్కొంది. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా డిప్యూటీ సీఎం పదవిపై టీడీపీ, జనసేన నేతల మధ్య చర్చ జరుగుతోంది. సోషల్ మీడియాలో పోటాపోటీగా పోస్టులు పెడుతున్నారు. దీంతో ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టాలని టీడీపీ హైకమాండ్ తమ పార్టీ శ్రేణులకు సోమవారం ఆదేశాలు జారీచేసింది. తాజాగా జనసేన హైకమాండ్ సైతం డిప్యూటీ సీఎం అంశంపై బహిరంగంగా చర్చించవద్దని, ఎటువంటి వ్యాఖ్యలు చేయవద్దని తెలిపింది. పార్టీ లైన్ కు విరుద్దంగా ఎవరైనా మాట్లాడితే సహించేది లేదని జనసేన అధిష్టానం స్పష్టంచేసింది.

### కూటమి మధ్య చిచ్చుపెట్టేందుకు కుట్ర..!

కూటమి మధ్య చిచ్చుపెట్టేందుకు కొంతమంది నాయకులు కుట్రలకు పాల్పడుతున్నారని, దీనిలో భాగంగా టీడీపీ, జనసేన నాయకులను రెచ్చగొట్టి, వారి మధ్య వివాదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా వైసీపీ నేతలు ఇలాంటి కుట్రలకు తెరలేపుతున్నారనే ప్రచారం జరుగుతోంది. పార్టీ అంతర్గత విషయాలపై వైసీపీ నేతలు స్పందించడం, కూటమిలో విబేధాలంటూ ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై చెడ్డపేరు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో.. టీడీపీ, జనసేన అధిష్టానం తమ పార్టీ శ్రేణులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది.

## అమరావతి స్మృతి వనం పక్కనపెట్టారు..

# జగన్‌పై మంత్రి బాల వీరాంజనేయ స్వామి ఫైర్

మొదటి పేజి తరువాయి

అంబేద్కర్ మ్యూజియాన్ని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి, డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ... అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుపై చంద్రబాబు ముందుగా నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. అమరావతిలో భూమి కేటాయించారన్నారు. అమరావతి స్మృతి వనం పక్కనపెట్టి ఇక్కడ నిర్మాణం చేశారని తెలిపారు. ఎన్నికల ముందు హడావిడిగా విగ్రహం ప్రారంభించారని చెప్పుకొచ్చారు. ఇక్కడ చూస్తే చాలా పనులు ఉన్నాయని ఇంకా పూర్తి కాలేదని తెలిపారు. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ మొత్తం పూర్తి చేస్తామని అన్నారు. కక్ష సాధింపు చర్యలు కూటమి ప్రభుత్వంలో ఉండవని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు.

### అంబేద్కర్ విగ్రహ నిర్మాణంలో అవినీతి: బొండా ఉమామహేశ్వరరావు

అంబేద్కర్ స్మృతి వనాన్ని అమరావతిలో కట్టాలని 2014లో తొలుత నిర్ణయించామని ప్రభుత్వం విప్, టీడీపీ ఎమ్మెల్యే బొండా



ఉమామహేశ్వరరావు తెలిపారు. జగన్ ప్రభుత్వం అమరావతి విచ్చిన్నం చేసి బెజవాడలో విగ్రహాన్ని కట్టారన్నారు. అంబేద్కర్ విగ్రహ నిర్మాణంలో అవినీతి జరిగినట్టు అనేక ఆరోపణలు వచ్చాయని చెప్పారు. అంబేద్కర్ స్మృతి వనం మరింత అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇంకా చేయాల్సిన పనులు ఏమున్నాయనేది సమీక్ష చేస్తామని చెప్పారు. ఈ సమీక్షలో నిర్ణయం తీసుకొని సీఎం చంద్రబాబు ముందు పెడతామని తెలిపారు. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ ను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తామని అన్నారు.

### వైసీపీ పాలనలో విశాఖ ఉక్కు ప్రయోజనాలను కూడా తాకట్టు పెట్టేశారు: జీవీ ఆంజనేయులు

పల్నాడు జిల్లా: కూటమి ప్రభుత్వం వచ్చిన 7 నెలల్లో రాష్ట్రానికి రూ.4లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. సీఎం చంద్రబాబు కృషి కారణంగానే పరిశ్రమలు, పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీ ఉందన్నారు. జగన్ కేంద్రం నుంచి, పరిశ్రమలు, పెట్టుబడుల రూపంలో రాష్ట్రానికి తెచ్చింది శూన్యమని విమర్శించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో విశాఖ ఉక్కు ప్రయోజనాలను కూడా తాకట్టు పెట్టేశారని మండిపడ్డారు. 7 నెలల్లోనే ఐదేళ్ల వైసీపీ - కూటమి పాలన మధ్య తేడాను అంతా గమనించారని అన్నారు. వినుకొండలో శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 4 బస్ షెల్టర్లు నిర్మిస్తామని చెప్పారు. త్వరితగతిన వినుకొండ రామలింగేశ్వరాలయం, ఘాట్‌రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు.

# దావోస్ లో ఏపీ మంత్రి నారా లోకేశ్ బిజీబిజీ

మొదటి పేజి తరువాయి

సురక్షిత ఆన్ లైన్ లావాదేవీల కోసం ఓటీపీ ఆధారిత సేవలు అందిస్తామని చెప్పారు. వ్యవసాయ, హెల్త్ కేర్, ఎడ్యుకేషన్ వంటి రంగాల్లో 100 కోట్ల కస్టమర్లే తమ లక్ష్యమని రాజమన్నార్ స్పష్టం చేశారు. దాంతోపాటే, ప్రపంచవ్యాప్తంగా 50 మిలియన్ వ్యాపారాల డిజిటలీకరణను కూడా లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. భారతదేశంలో పెరుగుతున్న క్రెడిట్ అవకాశాలను ఉపయోగించుకుంటామని, భాగస్వాములతో కలిసి సేవల విస్తరణకు మాస్టర్ కార్డ్ ప్రణాళికలు రూపొందిస్తుందని అన్నారు. తమ కంపెనీ బోర్డు సభ్యులతో చర్చించాక ఏపీలో కార్యకలాపాల విస్తరణపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

### వరల్డ్ ఎకనామిక్ ఫోరం వేదికగా స్వనీతి రౌండ్ టేబుల్ సమావేశం... హాజరైన లోకేశ్

దావోస్ లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) వేదికగా స్వనీతి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. 'పర్యావరణ పరిరక్షణ-వాతావరణ ఉద్యమం భవిష్యత్తు' అనే అంశంపై ఈ




సమావేశం ఏర్పాటు చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఏపీ మంత్రి నారా లోకేశ్ కూడా హాజరయ్యారు. ఈ సమావేశానికి పోర్చుగల్ మాజీ ప్రధానితో పాటు జోర్డాన్ రాణి, యునెస్కాప్ చీఫ్ సైంటిస్ట్, తదితరులు హాజరయ్యారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో నారా లోకేశ్ మాట్లాడుతూ... కర్బన ఉద్గారాల నియంత్రణకు క్లీన్ ఎనర్జీ ఏకైక పరిష్కారం అన్నారు. సుస్థిర శక్తి వనరుల రంగంలో ప్రపంచ అగ్రగామి అయ్యేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని చెప్పారు. సంప్రదాయేతర ఇంధన రంగంలో పెట్టుబడుల ఆకర్షణకు యత్నాలు చేస్తున్నామని వివరించారు. పునరుత్పాదక రంగంలో ఏపీ గణనీయ ప్రగతి సాధిస్తోందని నారా లోకేశ్ పేర్కొన్నారు. భారత కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఏపీలో నాలుగు సోలార్ ఎనర్జీ పార్కులు ప్రకటించిందని వెల్లడించారు. హరిత, ఆర్థిక, ఇంధన పర్యావరణ వ్యవస్థ స్థాపనే ఏపీ ప్రభుత్వ లక్ష్యమని, ఈ మేరకు ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ప్రకటించామని అంతర్జాతీయ వేదికపై లోకేశ్ ఉద్ఘాటించారు. పునరుత్పాదక శక్తి రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల సాధన లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని... తద్వారా 7.5 లక్షల మందికి ఉద్యోగ కల్పన జరుగుతుందని వివరించారు. ఏపీలో పంప్డ్ స్టోరేజి పవర్ ప్రాజెక్టుల కోసం 29 ప్రాంతాలు గుర్తించామని, ప్రపంచంలోనే అతి పెద్ద ఐఆర్ఈఎస్పీ ప్రాజెక్టును ఏపీ కలిగి ఉందని అన్నారు. 2030 నాటికి 18 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం సాధిస్తామని నారా లోకేశ్ స్పష్టం చేశారు.

# అర్హులైన వారికి పథకాలు ఎగ్గొడుతున్నట్లేనా?

మొదటి పేజి తరువాయి

మరోవైపు కార్యకర్తలకే పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు చెప్పడం సిగ్గుచేటన్నారు. అలాంటప్పుడు గ్రామ సభలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నట్లేనా అని అడిగారు. అర్హులైన వారికి పథకాలు ఎగ్గొడుతున్నట్లేనా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు హామీలిస్తం, అధికారంలోకి వచ్చాక ఎగ్గొడుతం అన్నట్లుగా వ్యవహరిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు.. అర్హులైన అందరికి ఇస్తామని చెప్పి ఇప్పుడు భారీ కోతలు విధిస్తే ప్రజలు తిరగబడకుండా ఏం చేస్తారన్నారు. కాంగ్రెస్ నాయకుల పాపం, అధికారులకు శాపంగా మారిందని.. సమాధానం చెప్పలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.

### గంటన్నర పాటు రామకృష్ణారావును ప్రశ్నించిన కాళేశ్వరం కమిషన్



"మీరు నిర్వహిస్తున్న గ్రామ సభలు దగా.. ఆరు గ్యారెంటీలు అమలు దగా..రుణమాఫీ చేయడం దగా..పంట బోనస్ ఇవ్వడం దగా.. రైతు భరోసా.. అమలు దగా.. రేషన్ కార్డుల జారీ దగా.. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక దగా.. ఏడాది కాలంలో మీరు చేసిన దగాను ప్రజలు అర్థం చేసుకున్నరు. మీరు చేసిన మోసాన్ని, నయవంచనను తెలుసుకున్నరు. ప్రశ్నించే ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తరు. అరెస్టులు చేసి నోళ్లు మూయిస్తరు. నేడు యావత్ తెలంగాణ ఏకమై మీ దుర్మార్గ పాలనను నిలదీస్తున్నది. అడుగడుగునా ప్రశ్నిస్తున్నది. మరి ఇప్పుడు వారిపై ఎన్ని కేసులు పెడతరు. ఎంత మందిని అరెస్టులు చేస్తరు. మీ రాక్షస పాలనలో విసిగి, వేసారి పోయిన తెలంగాణ ప్రజలు ఉప్పెనగా ఉద్యమించక ముందే కళ్లు తెరవండి. ప్రతిపక్షాల మీద బురదజల్లడం మాని పరిపాలన మీద దృష్టి సారించండి. ఎన్నికల హామీలో చెప్పినట్లుగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందజేయాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం" అంటూ హరీష్‌రావు పేర్కొన్నారు.

## జరి గరియాబంద్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 20 మంది మావోయిస్టులు మృతి

మొదటి పేజి తరువాయి




మేరకు బలగాలు ఆపరేషన్ నిర్వహించాయి. ఎన్‌కౌంటర్‌లో ఓ జవాన్‌ను గాయపడ్డాడు. గాయపడ్డ జవాన్‌ను విమానంలో రాయ్‌పూర్‌కు తరలిస్తున్నారు. ఇప్పటి వరకు 16 మంది నక్సల్స్ మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు రాయ్‌పూర్ జోన్ ఐడీ అమ్రేష్ మిశ్రా తెలిపారు. సంఘటనా స్థలంలో ఏకే 47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ తదితర ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ జరుగుతుందన్నారు. మెయిన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుల్హాది ఘాట్ ప్రాంతంలో ఆదివారం రాత్రి నుంచి భద్రతా దళాలు, నక్సలైట్ల మధ్య ఎన్‌కౌంటర్ జరుగుతోందని.. ఇందులో పలువురు ప్రాణాలు కోల్పోయినట్లుగా సమాచారం అందిందని ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ సోషల్ మీడియా వేదికగా తెలిపారు. మార్చి 2026 నాటికి దేశం, రాష్ట్రంలో నక్సలైట్స్‌ను అంతం చేయాలనే ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సంకల్పం మేరకు భద్రతా బలగాలు ఈ విషయంలో నిరంతరం విజయం సాధిస్తూ లక్ష్యం వైపు వేగంగా కదులుతున్నాయన్నారు. ఈ సందర్భంగా బలగాలకు ప్రశంసించిన ఆయన.. ధైర్య సాహసాలకు వందనం చేస్తున్నానన్నారు. డబుల్ ఇంజిన్ సర్కారులో 2026 నాటికి ఛత్తీస్‌గఢ్ నక్సలిజం నుంచి విముక్తి పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్‌కౌంటర్‌లో తలపై కోటి రివార్డు ఉన్న జైరామ్ అలియాస్ చలపతి ప్రాణాలు కోల్పోయారు. ఆయన కేంద్ర కమిటీ సభ్యుడిగా పని చేస్తున్నట్లు సమాచారం. అలాగే, సీనియర్ మావోయిస్టు సైతం మృతి చెందినట్లు తెలుస్తున్నది. ఇక గరియాబంద్ ఆపరేషన్‌లో గ్రూప్ ఈ30, కోబ్రా 207, సీఆర్పీఎఫ్ 65, 211 బెటాలియన్, ఎస్ఓసీ నువాపాడా సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. ఛత్తీస్‌గఢ్, ఒడిశా దళాలు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. ఛత్తీస్‌గఢ్ నుంచి మూడు, ఛత్తీస్‌గఢ్ పోలీసు విభాగానికి చెందిన రెండు, సీఆర్పీఎఫ్‌కు చెందిన ఐదు బృందాలు పాల్గొన్నాయి.

# సిఎంఆర్ ఎఫ్ ద్వారా పేదలకు ఆర్థిక అండ బీటెక్ రవి సతీమణి



వేంపల్లె **(కదిలించే వార్త) జనవరి 21:** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆర్థికంగా అండగా ఉంటుందని పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవి రెడ్డి సతీమణి లతారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లెకు చెందిన పలువురికి మంజూరు సిఎంఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు లతారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పులివెందుల నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు సిఎంఆర్ ఎఫ్ కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయం చేసినట్లు చెప్పారు. సిఎంఆర్ ఎఫ్ కింద ఇచ్చిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు ఆరోగ్యం కోసం ఖర్చు చేసుకోవాలని కోరారు. పార్టీలతో సంబంధం లేకుండా సిఎంఆర్ ఎఫ్ కింద దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారులకు బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సిఎం ద్వారా ఆర్థిక సహాయం చేయిస్తున్నట్లు చెప్పారు. ఈ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో టిడిపి నేతలు రజనీకాంత్ రెడ్డి (సూరి), ఇడుపులపాయ చెంద్రాయుడుతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తాం మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ





పరకాల **(కదిలించే వార్త) జనవరి 21:** హనుమకొండ జిల్లా పరకాల మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మొదటి రోజు ప్రజా పాలన కార్యక్రమం 5,6,7,8,18,19,20 వార్డులో సభలు నిర్వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన ప్రభుత్వం తోనే సాధ్యమని అన్నారు. ఈ పథకాలు అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి అందేలా చూస్తామని ఇది నిరంతర ప్రక్రియ అని రేషన్ కార్డులలో పేరు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని వీరికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని ప్రజా పాలన ప్రభుత్వ దరఖాస్తులు స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయ పాల్ రెడ్డి, పరకాల మున్సిపల్ కమిషనర్ కె.సుష్మ , కౌన్సిలర్స్ దామెర మొగిలి, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, గొర్రె స్రవంతి, ఏకు రాజు, పంచగిరి జయమ్మ, పరకాల మున్సిపల్ కోఆప్షన్ మెంబర్స్ ఎండీ షబ్బీర్ అలీ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్, పరకాల ఏం.ఆర్.ఓ ఏ వెంకట భాస్కర్, ఆర్.ఐ దామోదర్, అగ్రికల్చర్ ఏ.ఇ.ఓ శైలజ, మున్సిపల్ ఆర్.ఓ రఘు, మున్సిపల్ ఆర్.ఐ రవి, మెప్మా టీ ఎం సి - టి సతీష్ , హెల్త్ డిపార్ట్మెంట్ వారు ఆరోగ్యశాఖ అధికారులు, ఆర్.పి లు, వార్డ్ ఆఫీసర్స్ , ప్రజలు పాల్గొన్నారు.

## నందమూరి బాలకృష్ణకు ఘనస్వాగతం పలికిన కుటమినాయకులు



చిలమత్తూర్ **(కదిలించే వార్త) జనవరి 21:** హిందూపురం నియోజకవర్గం చిలమత్తురు మండలంలో నందమూరి బాలకృష్ణ శాసన సభ్యులు మంగళవారం ఉదయం దేమకేతేపల్లి పంచాయతీ బ్రమ్మేస్వరంపల్లి గ్రామంలో 8 లక్షలు వెచ్చించి నూతనంగా నిర్మించిన సుద్దజల సురక్షిత మంచినీటి సరఫరా కేంద్రం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా ప్రారంభి ంచనున్నారు. అలాగే చిలమత్తూరు మండల కేంద్రంలో విధ్యుత్ కార్యాలయంవద్ద రైతులకు విధ్యుత్ నియంత్రికల(ట్రాన్స్ ఫార్మర్ లు)ను ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా అందించనున్నారు.మరుల దిగువపల్లి గ్రామానికి నేషనల్ హైవే నుండి తారు రోడ్ నిర్మాణం కోసం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ సుమారు దాదాపు కోటి రూపాయలు మంజూరు చేయించి తన చేతుల మీదుగా భూమిపూజ చేసి కాంట్రాక్టర్ కు గట్టిగా పనులు తొందరగా మొదలుపెట్టాలని హెచ్చరించడం జరిగింది.మండలంలోని కూటమి నాయకులు పార్టీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఎమ్మెల్యే పర్యటనలో భాగంగా ఈ కార్యక్రమంలో చిలమత్తూరు మండల కన్వీనర్ రంగారెడ్డి,జానసేనా నాయకులు చిన్న ప్రవీణ్,రమణ,పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా పూలమాలలతో ఘన స్వాగతం పలికిన టీడీపీ నాయకులు

### భూమిపూజ ఏంఎల్ఏ చేతుల మీదుగా





**(కదిలించే వార్త) జనవరి 21:** చిలమత్తురు మండలంలోని కేంద్ర సమీపంలోఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మంగళవారం బ్రహ్మేశ్వర పల్లి గ్రామంలో 8 లక్షల వెచ్చించి శుద్ధ జల సురక్షిత మంచి నీటీ కేంద్రం మరియు రైతులకు విద్యుత్ నియంతికల (ట్రాన్సార్మర్ )రైతులకు. నేరుగా అందజేశారు.. .అలాగే...నేషనల్ హైవే నుండి దిగువపల్లి తండా గ్రమాంకు తారు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలపెట్టుకుంటున్నా మని అన్నారు.మాట్లాడి ఈరోడ్డు పూర్తి చేయడానికి చొరవ తీసుకున్నామన్నారు.దిగువపల్లి రోడ్డు నిర్మాణంలో భాగంగా అయితే 2 కోట్లు మంజూరు చేసిందన్నారు. దీనిపై ప్రత్యేకంగా కాంట్రాక్టర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ పనులు తొందరగా మొదలుపెట్టాలి అని గట్టిగా హెచ్చరించారు.. కార్యకర్తలు పాల్గొన్నారు.టీడీపీ మండల కన్వీనర్ రంగారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్ట్ బేకరి గంగాధర్,టీడీపీ నాయకులు నాగేంద్ర మరియు నరేంద్ర,కూటమి నాయకులు,రైతులు పెద్దయెత్తున పాలోన్నారు...



# వేంపల్లి ఆర్టీసీ బస్టాండు ను ప్రారంభించాలి.

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.



వేంపల్లి **(కదిలించే వార్త) జనవరి 21:** వేంపల్లి ఆర్టీసీ బస్టాండు ను వెంటనే ప్రారంభించాలని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.వేంపల్లి చక్రాయపేట,వేముల,పెండ్లిమర్రి, వీరపునాయుని పల్లి మండలాలకు వేంపల్లి కూడలి.,వేంపల్లి బస్టాండు నిరంతరం ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది 2 కోట్ల 30 లక్షల రూపాయల ఖర్చుతో ఆర్టీసీ బస్టాండ్ సర్వాంగ సుందరంగా తయారయింది. పూర్తి అయిపోయి 3 నెలలు కావస్తున్నా ఇంకా ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు దీనిని వెంటనే ప్రారంభించి ప్రయాణికులకు అందుబాటులోకి తేవాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు తులసి రెడ్డి మంగళవారం బస్టాండును పరిశీలించారు.ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,రమణ,నాగరాజు వున్నారు.

## గండి స్వాగత ఆర్చిని పర్మిషన్ లేకుండా కూల్చారు




చక్రాయపేట **(కదిలించే వార్త) జనవరి 21:** శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం గండి క్షేత్రం మారెళ్ళ మడక గ్రామం, చక్రాయపేట మండలం కడప జిల్లా సంబంధించి వేంపల్లి పట్టణం నందు అడ్డ రోడ్డు సెంటర్(నాలుగు రోడ్ల కూడలి) వద్ద 02-07-2007 వ తేదీన పులివెందుల పట్టణ వాస్తవ్యులు శ్రీ గువ్వల గంగాధర్ గారి సొంత నిధులతో రెండు ద్వారముల స్వాగత ఆర్చి నిర్మాణం చేసి అప్పటి కడప పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ వైయస్ వివేకానంద రెడ్డి గారు ప్రారంభించారు.సదరు రెండు ద్వారముల స్వాగత ఆర్చిని వేంపల్లి రోడ్లు వైండింగ్ చేసే సమయంలో 2024 ఫిబ్రవరి మాసంలో దేవస్థానం అధికారులకు లేదా దేవదాయ శాఖ ఉన్నతాధికారులకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కూల్చి వేయడం జరిగినది. ఆర్చి నిర్మాణమ నిమిత్తం సంబంధిత శాఖ వారు ఈరోజు వరకు ఎలాంటి నష్టపరిహారము చెల్లించి లేదు కాబట్టి తిరిగి రెండు ద్వారముల స్వాగత అర్జీని నిర్మించుకొనుటకు పులివెందుల రెవిన్యూ డివిజనల్ అధికారి వారికి మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రోడ్లు భవనాల శాఖ పులివెందుల వారికి వినతి పత్రం ఈరోజు ఆలయ ప్రధానార్చకులు శ్రీ వి కేసరి స్వామి, ఆలయ మాజీ చైర్మన్ శ్రీ కల్లూరు వెంకటస్వామి, ఆలయ సూపర్డెంట్ వినతి పత్రమును పులివెందుల ఆర్డీవో కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలోజె వెంకటసుబ్బయ్య, సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి మాజీ చైర్మన్ వెంకటస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు కేసరి స్వామి తదితరులు పాల్గొన్నారు



## ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన గట్లకానిపర్తి గ్రామ అభివృద్ధి కమిటీ



పరకాల **(కదిలించే వార్త) జనవరి 21:** హనుమకొండ జిల్లా గట్ల కానిపర్తి గ్రామ అభివృద్ధి కమిటీ నూతనంగా పదవీ భాద్యతలు చేపట్టిన పరకాల ఏసీపి చిర్ర సతీష్ బాబు ని కలిసి శాలువాతో సన్మానించారు. కమిటీ ద్వారా చేసిన అభివృద్ధి కార్యక్రమాల ప్రాజెక్ట్ రిపోర్ట్ ను ఫైల్ రూపంలో సమర్పించి, వివరించారు. అదేవిధంగా ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధి కమిటీ ద్వారా చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలు గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు, గ్రంధాలయం ఏర్పాటు వంటి వివరాలు వివరించడంతో పాటు, యువత అసాంఘిక కార్యకలాపాల వైపు మళ్లకుండా 26 జనవరి గణతంత్ర దినోత్సవం రోజున యువతను ఉద్దేశించి మాట్లాడ వలసిందిగాఏసీపీని గ్రామానికి ఆహ్వానించడం జరిగినది.దానికి ఏసిపి సుముఖత వ్యక్తం చేస్తూ సానుకూలంగా స్పందించడం జరిగినది. ఈ సందర్భంగా స్పందిస్తూ గ్రామ అభివృద్ధి కొరకు చేసే స్వచ్ఛంద కార్యక్రమాలకు మా సంపూర్ణ సహకారం ఉంటుందని కమిటీ సభ్యులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో గట్లకానిపర్తి గ్రామ అభివృద్ధి కమిటీ కన్వీనర్, కో కన్వీనర్లు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


## విద్యార్థులను మోసం చేస్తున్న ఎడిఫై స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

### ఏ.ఐ.ఎస్.బి, ఆర్.ఎస్.యూ..



కడప **(కదిలించే వార్త) జనవరి 21:** విద్యాశాఖ అధికారులను, విద్యార్థులను మోసం చేస్తూ అక్రమ అడ్మిషన్స్ నిర్వహిస్తున్న కడప, ప్రొద్దుటూరు లోని ఎడిఫై స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్, రేవల్యూషనరి స్టూడెంట్ యూనియన్ (ఆర్.ఎస్.యూ) జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ లు డిమాడ్ చేశారు. గుర్తింపు లేకుండా అక్రమ అడ్మిషన్స్ నిర్వహిస్తున్న ఎడిఫై స్కూల్ పై చర్యలు తీసుకోవాలాని డిఈఓ కార్యాలయంలో ఏడి మునీర్ ఖాన్ గారిని కలిసి వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ కడప నగరం, ప్రొద్దుటూరు పట్టణం నందు ఎడిఫై స్కూల్ కు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకున్నా స్కూల్ యాజమాన్యం 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి అడ్మిషన్స్ ప్రారంభం అయ్యాయి అంటూ ప్రచారం నిర్వహిస్తూ, బహిరంగంగా ప్లెక్సీ లు వేసి ప్రచారం నిర్వహిస్తూ ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకున్నా 2025-26 విధ్యా సంవత్సరానికి అడ్మిషన్స్ నిర్వహిస్తూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను, విద్యాశాఖ అధికారులను మోసం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న ఎడిఫై స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎడిఫై స్కూల్ కి ఎలాంటి అనుమతులు లేకున్నా కూడా అక్రమంగా అడ్మిషన్స్ నిర్వహిస్తుంటే జిల్లా విద్యాశాఖ అధికారులు మామూళ్ళ మత్తులో పాఠశాలపై చర్యలకు జంకుతున్నారని వారు ఆరోపించారు. కడప, ప్రొద్దుటూరు లలోని అనుమతులు లేని ఏడిఫై పాఠశాలపై ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు చేసర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు, కార్యక్రమంలో ఆర్ ఎస్ యు. ఏ.ఐ.ఎస్.బి నాయకులు సుహేష్, అఖిల్, సుమంత్ లు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలన పై విద్యార్థులకు అవగాహన



వేంపల్లె **(కదిలించే వార్త) జనవరి 21:** కుష్టు వ్యాధి నిర్మూలన పై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఉన్నిసా బేగం తెలిపారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన సర్వేలో భాగంగా ఆంధ్రప్రదేశ్ మైనార్టీ బాలికల హైస్కూల్ నందు విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టి వ్యాధి మైకో బ్యాక్టీరియం లేప్రే అను బ్యాక్టీరియా వలన వ్యాధి సంక్రమిస్తుందని తెలిపారు. అంతేకాకుండా ఈ క్రిములు తుమ్మడం వలన దగ్గడం వలన వ్యాప్తి చెందుతుందని అన్నారు. వ్యాధి లక్షణాలు కనిపించుటకు మూడు నుండి ఐదు సంవత్సరాలు పట్టవచ్చునని తెలిపారు. శరీరముపై స్పర్శ లేని మచ్చలు, చర్మము రంగు మారిన మచ్చలు, కళ్ళు పూర్తిగా మూసుకోలేకపోవడం, చెవి తమ్మెలు మందముగా మారిపోవడం, చెవితమ్ములపై బుడిపెలు ఉండడం, తదితర లక్షణాలు ఏవైనా ఉంటే వెంటనే పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు ప్రతి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టి. సుగుణమ్మ, స్టాఫ్ నర్సులు అరుణ, సిహెచ్ఓ రమాదేవి, ఏఎన్ఎం నాగ స్వర్ణలత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# వేరుశెనగ తిక్క ఆకు మచ్చ తెగులు పై అవగాహన

### రైతులు క్షేత్ర స్థాయి లో తెగుళ్ల పై అవగాహన పెంచుకోవాలి



చక్రాయపేట.. **(కదిలించే వార్త) జనవరి 21:** మండల వ్యవసాయ అధికారులు కె.రాజు పల్లె లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో వేరుశెనగ సాగు చేస్తున్న రైతుల పంట పొలాలను పరిశీలించారు. వేరు శెనగ పంటలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా తిక్క ఆకు మచ్చ తెగులు సమస్య అధికంగా ఉందన్నారు. రైతులు తమ తమ పంట పొలాలను పరిశీలించి, తిక్క ఆకు మచ్చ తెగులు సమస్య ఉన్నట్లు తేలితే వారు తెలిపిన తెగుళ్ల మందులు వాడి పంట ను కాపాడుకొనవచ్చన్నారు 1.కె6 రకానికి ఈ సమస్య అధికంగా ఉంటుందనీ భవిష్యత్ లో కె6 కాకుండా -1694, నిత్య హరిత, లేపాక్షి వంటి సాగు రకాలు సాగు చేసుకోవాలని సూచించారు.ఆకుమచ్చ మొదటి దశలో ఉంటే సాఫ్ (కార్బెండేజింంమ్యాంకో జెబ్) 1 గ్రాం. లీటరు కలిపి పిచికారి చేసుకోవాలని అన్నారు. సమస్య తీవ్రత అధికంగా ఉంటే, హెక్సాకొనజోల్ 2 మీ.లీ లేదా టేబుకొనజోల్ 2 మీ.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నవంత్ బాబు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు సేవ కేంద్ర సహాయకులు ప్రసాద్, రైతులు పాల్గొన్నారు

## పైప్ లైన్ లికేజ్,పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలి



వేంపల్లి **(కదిలించే వార్త) జనవరి 21:**వేంపల్లి లో పడకేసిన పారిశుధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలని సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు గ్రామ పంచాయతీ ఈఓ ను ఆదేశించారు.అనంతరం ఆయన పట్టణం లోని శ్రీరామ్ నగర్,పుల్లయ్య తోట లో పర్యటించారు.కొన్ని ప్రాంతాల్లో త్రాగునీటి ఎద్దడి నెలకొంది అని కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు సర్పంచ్ ను కోరారు.వెంటనే స్పందించి కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేయాలని ఈఓ సుబ్బారెడ్డి కి సూచించారు. అలాగే పుల్లయ్యతోట లో గ్రామ పంచాయతి సిబ్బంది వెళ్లి చెత్త లేకుండా చూడాలని అన్నారు.ఆయన వెంట వార్డు మెంబర్ సునీల్,వైసిపి నాయకులు శీను,దివాకర్ రెడ్డి లు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**(కదిలించే వార్త) జనవరి 21:** వేంపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ రోజు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి చెక్కులను మండల కన్వీనర్ . రామముని రెడ్డి గారు ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ షబ్బీర్ గార్ల చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. చీమలపెంట రాజు 1,63,381 రూపాయలు ఇవ్వగా అలాగే షేక్ ఫక్రుద్దీన్ 46000 రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా రామముని రెడ్డి గారు షబ్బీర్ గారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకుఆర్థికంగా ఎంతో గానో దోహదపడుతుందని కార్పొరేట్ స్థాయిలో నిరుపేదలకు వైద్యం అందుతుందని తెలిపారు. ప్రభుత్వం పేదల ఆరోగ్యం పట్ల చాలా శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని చెప్పుకొచ్చారు అలాగే పులివెందుల నియోజకవర్గానికి సీఎం రిలీఫ్ ఫండ్ మరియు ఎల్ఓసిల విషయంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బిటెక్ రవి గారు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో బాల కృష్ణారెడ్డి, డక్క రమేష్, శేషగిరి, శివ, ప్రశాంత్,కొండయ్య, బాబా,నాయకులు, రాకేష్, బాబు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కొనకొండ్ల రాజేష్...



కనేకల్ **(కదిలించే వార్త) జనవరి 21:** అనంతపురం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక అయిన కురుబ కొనకొండ్ల రాజేష్ అన్న కి కనేకల్ మండలము బిజెపి మండల అధ్యక్షుడు కురుబ తిప్పేస్వామి మరియు బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఓ తిమ్మారెడ్డి మరియు జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు మాల్యం కే చిక్కన్న అందరూ కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

## తనకల్లు పలు గ్రామాలలో,చలి పంజా



తనకల్లు **(కదిలించే వార్త) జనవరి 21:** తనకల్లు మండలం పరిధిలోని పలు గ్రామాలలో మళ్లీ చలి పంజా మునుపెన్నడూ లేనంతగా చలి తీవ్రత మరింత పెరిగింది. చలితీవ్రతతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. మరి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోగతంలో ఎన్నడూ లేని విధంగా చలి వణికిస్తోంది. గ్రామాలలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. చలితో వృద్ధులు, చిన్నారులు గజగజ వణుకుతున్నారు.

## జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో జాతీయ రహదారి వారోత్సవాలు




అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 21:** పోలీసులు ఆర్టీఏ అధికారులు సంయుక్తంగా వజ్రకరూరు - గుంతకల్లు రహదారిపై రోడ్డుభద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వజ్రకరూరు ఎస్సై నాగస్వామి రోడ్డు సేఫ్టీ నిబంధనలపై వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ప్రతీ వాహన దారుడు రహదారి భద్రత మీద అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ముఖ్యంగా హెల్మెట్ ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని... రాంగ్ రూట్ లో వాహనం నడపటం, ట్రిపుల్ రైడింగ్ చేయరాదన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను తరలించరాదన్నారు. రహదారి ప్రమాదాలతో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని. మీకోసం మీ కుటుంబం ఎదురుచూస్తుంది కాబట్టి వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త వహిస్తూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యాలు చేరుకోవాలని సూచించారు.

## దళిత మనోభావాలను దెబ్బతీసిన జిల్లా రెవెన్యూ అధికారి మలోల పై చర్యలు తీసుకోవాలి

డాక్టర్ హెచ్ రామచంద్ర

రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జీవి ఉజ్వల్



అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 21:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెచ్చిన రాజ్యాంగం కల్పించిన హక్కులతో తప్పనిసర పరిస్థితుల్లో తలలు ఊపుతున్నారే తప్ప మనుధర్మవాదం ఇంకా దళితులను, దళితుల మనోభావాలను దెబ్బతీస్తూనే ఉంది. అలాంటి ఒక దుస్సంఘటన అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిన్న సోమవారం జరిగింది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఏకసభ్య కమిషన్ జిల్లా కలెక్టర్ జిల్లా అధికారుల సమక్షంలో సమీక్ష వినిధుల స్వీకరణ జరుగుతుంటే ఒక బాధ్యతాయుతమైన జిల్లా రెవెన్యూ అధికారి ఇదేమి పట్టనట్లు ఆన్లైన్లో జూదం రమ్మీ ఆడుకోవడం ఎంత విడ్డూరం? ఈ ఘటన ప్రజాస్వామ్యవాదులందరినీ ముక్కున వేలేసుకునేలా చేసింది. దళితులు, దళిత మేధావులు, దళిత ప్రజా సంఘాల వారు అంత ముఖ్యమైన దళిత సమస్య మీద జరుగుతున్న కార్యక్రమం అంటే డిఆర్ఓకు అంత నిర్లక్ష్య భావమా అని ప్రశ్నిస్తున్నారు. ప్రజాస్వామ్యం పరిడవిల్లి ఇన్నేళ్లయినా దళితుల పట్ల సానుకూల మానవీయ కోణం లేని మనువాద భావజాల భావ దారిద్ర్యం ఇంకా కొనసాగుతుంది అనడానికి ఈ ఘటన నిదర్శనం. దళితుల మనోభావాలను దెబ్బతీసిన అభినవ మనువు మలోల పై ఇప్పటికీ చర్యలు తీసుకోకుండా ఉన్నతాధికారులు మీనమేషాలు లెక్కించే పనిలో ఉన్నారంటే, రక్షించే వారు ప్రభుత్వ యంత్రాంగంలో ఎంత బలంగా ఉన్నారో అర్థమవుతుంది. ఇది భారత రాజ్యాంగానికి భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మానవీయ సమాజానికి గొడ్డలి పెట్టు కనుక వెంటనే దురాహంకార రెవెన్యూ అధికారి పై కఠిన చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునారవృతం కాకుండా చైతన్యం తీసుకురావాలని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్ చేస్తోంది అని తెలిపారు.



## పూలే అంబేద్కర్ యూత్ నూతన యువజన సంఘం అధ్యక్షుడిగా అర్షం సతీష్ కుమార్

గౌరవ సలహాదారులు అర్షం మధు, సునీల్







ఆత్మకూరు **(కదిలించే వార్త) జనవరి 21:** మహాత్మా జ్యోతిరావు పూలే, బిఆర్ అంబేద్కర్ నూతనయువజన సంఘం ఎన్నికలు ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ల (కందిబండ) గ్రామంలో జరగగా నూతన యువజన సంఘం అధ్యక్షుడిగా అర్షం సతీష్ కుమార్ ఉపాధ్యక్షులుగా అర్షం అనిల్ కుమార్, అర్షం వినయ్ కుమార్, కార్యదర్శిగా అర్షం అనిల్ సహాయ కార్యదర్శిగా రంజిత్ కుమార్ గౌరవ సలహాదారులుగా హర్షం మధు హర్షం సునీల్ తోపాటు పలువురుని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అర్షంసతీష్ కుమార్ మాట్లాడుతూ పూలే అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలన్నారు. వారి ఆశయ సాధన కోసం యువజన సంఘం కృషి చేస్తుందన్నారు యువజన సంఘం అభివృద్ధికి కృషి చేస్తాననీ తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాలలో రాత్రి నుండీ ఉదయం వరకు జరిగిన గ్రామ దేవర "కార్యక్రమాలకు పోలీసుల పటిష్ట భద్రతా చర్యలు.




అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 21:** జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాలలో రాత్రి నుండీ ఉదయం వరకు జరిగిన గ్రామ దేవర "కార్యక్రమాలకు పోలీసుల పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు.జిల్లా ఎస్పీ,పి.జగదీష్ ఆదేశాల మేరకు సంబంధిత డీఎస్పీల పర్యవేక్షణలో ఆయా సి.ఐ లు, ఎస్సైలు మరియు సిబ్బంది గ్రామాలకు వెళ్లి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా చర్యలు తీసుకున్నారు ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఈ కార్యక్రమాలను పురస్కరించుకుని ఆయా గ్రామాలలో భారీగా ప్రజలు ఒక చోట చేరే అవకాశాన్ని ముందస్తుగా అంచనా వేసి తదనగుణంగా ముందస్తు జాగ్రత్తలు చేపట్టడంతో గొడవలు, అల్లర్లు జరుగకుండా ప్రశాంతంగా కార్యక్రమాలు కొనసాగేలా పోలీసులు శ్రమించారు

## గ్రామ సభలో దరఖాస్తులను స్వీకరించిన ఎంపీడీవో




పరకాల **(కదిలించే వార్త) జనవరి 21:** హనుమకొండ జిల్లా పరకాల మండల పరిధిలోని మల్లక్కపేట, హైబోత్ పల్లి, అలియాబాద్, లక్ష్మీపూర్ గ్రామాలలో గ్రామ సభలు ప్రశాంతంగా ముగిసినట్లు యంపిడీఓ పెద్ది ఆంజనేయులు తెలిపారు. రైతు భరోసా కొరకు హైబోత్ పల్లి లో6, అలియాబాద్ లో 1 ఇందిరమ్మ ఇండ్ల కొరకు మలలక్ పేటలో 17 హైబోత్ పల్లి లో 28 అలియాబాద్ లో 22 లక్ష్మీ పూర్ లో 14 ఆత్మీయ భరోసా కొరకు మల్లక్ పేటలో 23, హైబోత్ పల్లి 28, అలియాబాద్ 22, లక్ష్మీపూర్ 14 ఆహార కొరకు మల్లక్ పేటలో 66 హైబోత్ పల్లి లో 28 అలియాబాద్ లో 14 లక్ష్మీపూర్ లో 20 నూతనంగా దరఖాస్తులు స్వీకరించినట్టు యంపిడీఓ తెలిపారు. మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె వెంకటనారాయణ గ్రామ సభలను పరిశీలించారు. సంబంధిత గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు. వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఆర్.ఐ లు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ ప్రజల పాల్గొన్నారు.

## రాతిదూలం లాగుడు పోటీలకు రెండవ బహుమతి 15వేల రూపాయలు విరాళం అందజేసిన నాగులగుడ్డం వెంకటరమణ



సింగనమల **(కదిలించే వార్త) జనవరి 21:** పామిడి మండలం కొండూరు రోడ్డు అంకాల్లమ్మ కుంటేమ్మ దేవస్థానము నందు రాతి దూలం లాగు పోటీలకు రెండో బహుమతి 15వేల రూపాయలు విరాళాలు అందజేసిన వైసిపి నాయకులు నాగులగుడం దాసరి వెంకటరమణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము అంకాలమ్మ కుంటెమ్మ జాతర సందర్భంగా రాతి దూలం లాగు పోటీలకు తన వంతు సహాయంగా 15000 రూపాయలు విరాళాలు అందజేస్తున్నామని తెలిపారు అలానే అమ్మవారి దయతో ఇప్పటికి మూడు సంవత్సరాల నుంచి ఇస్తున్నట్లు తెలిపారు అలానే రాబోయే సంవత్సరం కూడా రెండవ బహుమతి గానీ మొదటి బహుమతి గానీ రాతి దూలం లాగుడు పోటీలకు విరాళాలు అందజేస్తామని అన్నారు రెండో బహుమతి గుడి కమిటీ నంబర్లు ఆధ్వర్యంలో అందజేశారు అనంతరం గుడి కమిటీ సభ్యులు గ్రామస్తులు రాతి దూలం లాగు పశు యాజమాన్యులు నాగులగుడ్డం వెంకట రమణ కు ఘనంగా సన్మానం చేశారు అలానే రెండవ బహుమతి అందజేసే అవకాశం ఇచ్చినందుకు గుడి పెద్దలకు గ్రామస్తులకు రాతి దూలం లాగు పశు యాజమాన్లకు ప్రజలకు వైసీపీ నాయకుడు నాగులగుడం వెంకటరమణ కృతజ్ఞతలు తెలిపారు.



# రెండు కులాల కుంపటిలో బలి అవుతున్న బహుజన ఉద్యోగులు

రాష్టంలో అధికారం మార్పు కేవలం
రెండు కులాల ఆధిపత్యం కోసమేనా?
బీసీ , ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఉద్యోగులు,
ప్రజలు బలి కావాల్సిందేనా?
ఇదేనా పాలన అంటే ఇందుకేనా
రాజ్యాంగం మీద ప్రమాణం చేసేది.
అభివృద్ధి ఫలాలు మీకు, అణచివేత, అవమానలు, మాకా?
సమాధానం చెప్పండి టీడీపీ , వైస్సార్సీపీ నేతలకు
రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ( ఆర్ పి ఎస్ )వ్యవస్థాపకులు,
డా. పోతుల నాగరాజు డిమాండ్.



అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 21:** రాష్ట్రంలో ప్రజా పాలన లేదు కేవలం దోపిడీ పాలన, అణచివేత పాలన, అక్రమాల పాలన చేపడుతూ, సంపద ను, అధికారం ను అనుభవిస్తూ, ఒకరి మీద ఒకరు అవినీతి అక్రమాలపై ఆరోపణలు చేసుకొంటూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. మధ్యలో బీసీ , ఎస్సీ ఎస్టీ , మైనార్టీ ఉద్యోగులను బలి చేస్తున్నారు. ఇది ఎంతవరకు మంచిది రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుంది. పెట్టుబడులు ఎలా వస్తాయి, పరిశ్రమలు ఎవరు ఏర్పాటు చెస్తారు. మీకు మీ కుటుంబాలకు అధికారం కావాలి, వనరులు కావాలి, సంపద కావాలి, వేల, లక్షల కోట్లు కూడపెట్టుకొని రాజకీయాలు చేయాలి. మధ్యలో మిమ్మల్ని అధికారం లోకి తీసుకొని వచ్చిన బహుజన కులాలు అన్ని విధాల నష్టపోవాలి ఇది ఎక్కడ న్యాయం చెప్పండి. ఎవరు ముఖ్యమంత్రి ఉంటే వారి ఆదేశాల మేర అధికారులు, ఉద్యోగులు పనిచేస్తారు, అంతే గాని వారి సొంత నిర్ణయం ఎందుకు ఉంటుంది. మరి వారి నిర్ణయం లేనప్పుడు ఎవరు ఆదేశాలు ఇచ్చి అధికారులచే పని చేయడానికి వత్తిడి చేసిన నాయకులను వదిలి మైనార్టీ వర్గాలకు చెందిన ఐఏఎస్ , ఐపీఎస్ , ఇతర అధికారులను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలి. గత పాలనలో జరిగిన అన్ని రకాల అక్రమాల పైన, అవినీతి పైన, ఉన్నత స్థాయి విచారణ జరిపి వాటికీ కారణం అయినా వారి పై ముఖ్యమంత్రి, కేబినెట్ సభ్యుల పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చెస్తూ, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అధికారులను వేదించడం మానుకొని ఇప్పటి వరకు పోస్ట్ ఇవ్వని వారికి వెంటనే వారి స్థాయిని బట్టి పోస్ట్ లు ఇవ్వాలని, కూటమి ప్రభుత్వం కు డిమాండ్ చేస్తున్నాము. లేకపోతే పెద్దఎత్తున ఈ ప్రభుత్వం పై బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు ఉద్యమిస్తామని హెచ్చరిక చేస్తున్నాము.

## జిల్లాలో పారదర్శకంగా ముగిసిన కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య (పీఎం టి,పి ఈ టి) పరీక్షలు.

-వివిధ కారణాలతో గైర్హాజరైన మరియు అప్పీలు చేసుకున్న అభ్యర్థులకు ముగింపు రోజున అవకాశమిచ్చిన జిల్లా ఎస్పీ.

-గత నెల 30 వ తేదీ ప్రారంభం నుండీ ముగింపు వరకు ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా యావత్తు ఈ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ.

-జిల్లా ఎస్పీ,పి.జగదీష్.





అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 21:** జిల్లాలో గత నెల 30 వ తేదీ నుండీ కొనసాగుతోన్న కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య (పీఎంటి, పి ఈ టి) పరీక్షలు మంగళవారం ముగిశాయి. వివిధ కారణాలతో గైర్హాజరైన అభ్యర్థులకు మరియు ఎత్తు, ఛాతీ కొలతలు, తదితర అంశాలలో అప్పీలు చేసుకున్న అభ్యర్థులకు ముగింపు రోజున జిల్లా ఎస్పీ, పి.జగదీష్ అవకాశమిచ్చారు. మళ్లీ సదరు అంశాలపై పరీక్షలు నిర్వహించారు. గత నెల 30 వ తేదీ ప్రారంభం నుండీ ముగింపు వరకు ఈవెంట్స్ లో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా యావత్తు ఈ ప్రక్రియను దగ్గరుండి జిల్లా ఎస్పీ గారు పర్యవేక్షించి విజయవంతం చేశారు. ఆఖరు రోజున పారదర్శకంగా జరిగిన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుఢ్య పరీక్షలు ( పీఎమ్ టి , పి ఈ టి)జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుఢ్య పరీక్షలు ( పీఎంటి , పి ఈ టి ) మంగళవారం పారదర్శకంగా జరిగాయి.జిల్లా ఎస్పీ,పి.జగదీష్ దగ్గరుండి సిసికెమేరాల పర్యవేక్షణలో కొనసాగాయి. ఆంధ్రప్రదేశ్ పోలీస్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డ్ ( ఏపీ ఎస్ ఎల్ ఆర్ బి ) నియమ నిబంధనలకు అనుగుణంగా... సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పకడ్బంధీగా దేహధారుఢ్య పరీక్షల నిర్వహించారు. స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానంలో వేకువజామునే హాజరయిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు పరిశీలన అనంతరం ఎత్తు, ఛాతి కొలతలు ఆతర్వాత 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు మరియు లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు.

## ప్రతి ఇంట్లో ఒక ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం

మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే
కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
28 డివిజన్ అశోక్ నగర్
మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమం
వేలాది మందికి ఇళ్లు
నిర్మిస్తామన్నారు ఏమైంది.. వైసిపికి ఎమ్మెల్యే ప్రశ్న
6నెలల్లో ఈ ప్రభుత్వ పనితీరు
ఏంటో చూపించామన్న దగ్గుపాటి






అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 21:** ప్రతి ఇంట్లో ఒక ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని.. అందుకు అందుగుణంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని 28 డివిజన్ అశోక్ నగర్ మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం 7గంటల నుంటే మున్సిపల్ అధికారులు, స్థానిక టిడిపి నాయకులతో కలసి ఎమ్మెల్యే దగ్గుపాటి ఇంటింటికీ వెళ్తూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. చాలా మంది డ్రైనేజీ సమస్యలు, గత ప్రభుత్వంలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నా మాకు రాలేదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఏ ?ఒక్క పని జరగలేదన్న ఆవేదన ప్రజల్లో ఉందన్నారు. కానీ ఈ ఆరు నెలల్లో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. పింఛన్లు, రేషన్ క్రమం తప్పకుండా అందుతోందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో వేలాది మంజూరయ్యాయని గొప్పలు చెప్పారని.. కానీ ఇప్పటి వరకు ఒక్కరికి కూడా అందించిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా 8వందల ఇళ్లు మంజూం య్యాయని.. వాటిని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మరోవైపు ప్రతి ఇంట్లో చదువుకున్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారే ఒక పారిశ్రామిక వేత్తగా మారే అవకాశాల్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ఇందుకోసం ఆరు ఇండస్ట్రీస్ పాలసీలు తీసుకొచ్చిందన్నారు. త్వరలోనే వీటి ఫలాలన్నీ చూస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ విష్ణు మూర్తి, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి ముక్తీయార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాలార్ భాష, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, పద్మశాలి ఫెడరేషన్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, రజక ఫెడరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, రాయలసీమ బలిజ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపు నాటి రమేష్, తెలుగుయువత నగర అధ్యక్షుడు బొమ్మినేని శివ, మహిళా నాయకురాలు చరిత, జనసేన నాయకుడు ఇమామ్ హుస్సేన్, తెలుగుదేశం పార్టీ నాయకులు గౌనిపల్ల శ్రీనివాసులు, నారాయణస్వామి, గురు, సరిపూటి శ్రీకాంత్, గోపాల్ గౌడ్, వెంకటేశ్వర రెడ్డి, రాయల్ మధు, మనోహర్, తమ్మినేని వేణు, డాక్టర్ సెల్ రాష్ట్ర నాయకుడు లక్ష్మిప్రసాద్, జె.ఎం. భాష, ఈడిగ నాగభూషణం, సిరిసాల రాంబాబు, మాజీ ఎంపిపి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ అమ్మాలనుకున్నాడు.. సీఎం చంద్రబాబు నిలబెట్టారు

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు చంద్రబాబు బ్రేక్ వేశారు
తన కేసుల కోసం... స్టీల్ ప్లాంట్ అమ్మాలని చూశాడు
అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం
జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలతో
కలిసి మీడియా సమావేశం
సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన
హార్టికల్ రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకొస్తుంది




అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 21:** గత ఐదేళ్లలో తన కేసులు కొట్టివేయించుకునేందుకు జగన్ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా టిడిపి కార్యాలయంలో ఆయన అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ఎమ్మెల్యే బండారు శ్రావణి ఇతర పార్టీ నాయకులకుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. విశాఖపట్నంని రాజధాని చేస్తానంటూ జగన్ ఆ ప్రాంతాన్ని సర్వనాశనం చేశాడన్నారు. తన విలాసాల కోసం ప్రజల డబ్బుతో ఒక భారీ భవనాన్ని నిర్మించుకున్నాడని విమర్శలు చేశారు. తన కేసులను మాఫీ చేయించుకునేందుకు విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటు పరం చేసేందుకు జగన్ సిద్ధం అయ్యాడన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ఆరు నెలల లోపే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు బ్రేక్ వేశారన్నారు. ప్రధాని మోడీ హోం మంత్రి అమిత్ షా తో మాట్లాడి ప్రైవేటీకరణ ఆపడమే కాకుండా 11,440 కోట్ల ప్యాకేజీని కూడా తీసుకొచ్చారని దగ్గుపాటి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని ఇప్పటికే ఐటీ ఫార్మా కంపెనీలు పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చాయన్నారు. ప్రస్తుతం దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ ఇస్తున్న ప్రజెంటేషన్ తో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదర్ చౌదరి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదేన్న, పార్లమెంటు మీడియా కో ఆర్డినేటర్ కూచి హరి తదితరులు పాల్గొన్నారు.

## మీడియా రంగంలో జెమిని ప్రసాద్ సేవలు మరువలేం

సీనియర్ జర్నలిస్టు నందినేని దేవప్రసాద్
సంస్మరణ సభలో ఎమ్మెల్యే దగ్గుపాటి
మీడియా రంగంలో తొలితరం
జర్నలిస్టును కోల్పోవడం చాలా బాధాకరం
తెలుగుదేశం పార్టీలో కూడా ఆయన
సేవలందించడం గర్వకారణంగా ఉంది
దేవప్రసాద్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా
తీసుకోవాలన్న ఎమ్మెల్యే దగ్గుపాటి




అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 21:** మీడియా రంగంలో జెమిని ప్రసాద్ సేవలు మరువలేమని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సీనియర్ జర్నలిస్టు నందిని దేవప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా.. ఆయన సభను నరంలోని ప్రెస్ క్లబ్ లో పెద్ద ఎత్తున నిర్వహించారు. పలు జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్మరణ సభలో ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా దేవ ప్రసాద్ చిత్రపటానికి ఎమ్మెల్యే దగ్గుపాటి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొలితరం జర్నలిస్టు నందినేని దేవ ప్రసాద్ ను కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. జీవితం మొత్తం నిస్వార్థంగా మీడియా రంగానికే పరిమితమయ్యారని అన్నారు. 1995 లో సిటీ కేబుల్ పాత్రికేయునిగా వృత్తిలోకి వచ్చిన ఆయన.. 1996 నుండి తేజ టీవీ, జెమినీ విలేకరిగా దాదాపు 20 సంవత్సరాలు పాటు అదే సంస్థలో పనిచేయడం సామాన్యమైన విషయం కాదన్నారు. ఆయన మీడియా రంగంలోనే కాకుండా 1983లో తెలుగు విద్యార్థి విభాగం, తెలుగు యువతలో కూడా పనిచేశారన్నారు. ఆయన జీవితంలో ఎన్నో విలువైన ఆస్తులు కూడా కోల్పోయారని... విలువలతో కూడిన జీవనం ఆయన చేశారన్నారు. అవివాహితుడైన ఆయనకు సమీప బంధువులు ఎవరూ జర్నలిస్టులే కుటుంబంగా భావించి. ప్రెస్ క్లబ్ ఇల్లుగా భావించారన్నారు. జర్నలిస్టుగా ఆయన మచ్చలేని వ్యక్తిగా నిలిచారన్నారు. నందినేని దేవప్రసాద్ ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి అభిప్రాయపడ్డారు.

# పెద్దమ్మ తల్లి దేవర కార్యక్రమంలో ఎమ్మెల్యే లు



గార్లదిన్నె **(కదిలించే వార్త) జనవరి 21:** గార్లదిన్నె : మండలం పరిధిలోని కోటంక గ్రామంలో జరిగిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవర కార్యక్రమానికి మాజీ గాండ్ల కార్పొరేషన్ చైర్మన్ విశాలాక్షి దంపతుల ఆహ్వానం మేరకు ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ,అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో కలిసి దేవర కార్యక్రమంలో పాల్గొన్నా శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి , ఆలం నరసనాయుడు , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి ,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి మరియు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతులు ట్రాన్స్ఫార్మర్ లను సద్వినియోగం చేసోక్కండి: ఎంఎల్ఏ బాలకృష్ణ



చిలమత్తూర్ **(కదిలించే వార్త) జనవరి 21:** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం చిలమత్తూర్ మండల పరిదిలో ట్రాన్స్ఫార్మర్ లను సద్వినియోగం చేసుకొని పంటలలో అధిక దిగుబడులను మంచిగా సాధించాలని ఎంఎల్ఏ బాలకృష్ణ సూచించారు. మంగళవారం చిలమత్తురు విద్యుత్ సబ్ స్టేషన్ లో 52 మందికి రైతులకు ట్రాన్స్ఫార్మర్ 23 పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సిఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రంగారెడ్డి,జనసేన మండల కన్వనర్ చిన్న ,రమణ,టీడీపీ నాయకులు నాగేంద్ర ,నరేంద్ర ,ఆస్వర్తప్ప ,చెన్నమ్మ,లక్ష్మి దేవమ్మ,నదేశప్ప,కురామి నాయకులు మరియు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 20వ వర్ధంతికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు.

-వేలాదిగా తరలిరానున్న జనం.

-ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్.



రామగిరి **(కదిలించే వార్త) జనవరి 21:** ఈనెల 24వ తేదీన తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ మంత్రి, కీర్తిశేషులు పరిటాల రవీంద్ర గారి 20వ వర్ధంతికి రామగిరి మండలం వెంకటాపురంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈనెల 24వ తేదీ నాటికి పరిటాల రవి మరణించి 20 ఏళ్లు గడిచిన నేపథ్యంలో... ఈసారి వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. గత నాలుగు రోజుల నుంచి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అనంతపురం జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భారీగా పరిటాల అభిమానులు, టిడిపి కార్యకర్తలు తరలిరానున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పరిటాల రవీంద్ర సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఘాట్ వద్ద అలంకరణలు జరుగుతున్నాయి. మరోవైపు వేలాదిమందికి జరిగే అన్నదానం సంబంధించి ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.



# జిల్లా టెంపుల్ టూరిజం సర్క్యూట్ అభివృద్ధిపై ప్రణాళికలు అమలు చేయాలి.

-జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి,**(కదిలించే వార్త) జనవరి 21:** జిల్లా టెంపుల్ టూరిజం సర్క్యూట్ అభివృద్ధిపై కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కన్ఫరెన్స్ హాల్ నందు టెంపుల్ టూరిజం సర్క్యూట్పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అవసరమైన చోట పర్యాటక ప్రాజెక్టుల కోసం భూమిని గుర్తించి, భూమి అభ్యర్థన కోసం ప్రతిపాదనలను సమర్పించాలని జిల్లా టూరిజం అధికారిని ఆదేశించారు. లేపాక్షి అదనపు గదులు, మరుగుదొడ్లు త్వరితగతిన పూర్తిచేయాలని టూరిజం అధికారులను ఆదేశించారు. లేపాక్షి లోనే ఓపెన్ ఆడిటోరి నిర్మాణం పనులకు ప్రణాళిక చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గొల్లపల్లి రిజర్వాయర్ బోటు అనుమతుకు కార్యచరణ ప్రణాళిక చేపట్టాలని టూరిజం అధికారులను ఆదేశించారు తనకల్లు మండలం కోటపల్లి గ్రామం రేస్ ట్రాక్ థీమ్డ్ లగ్జరీ రిసార్ట్ పిపిపి ప్రాజెక్ట్ స్థితి పెండింగ్లో ఉంది. త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. వివరాలతో పాటు ప్రాజెక్ట్ స్థితి నివేదికతో కార్యాలయానికి హాజరు కావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు లేపాక్షి ఆలయం జటాయు థీమ్ పార్క్ ఫుడ్ కోర్ట్ మరియు స్టాల్స్ కోసం దరఖాస్తులను ఆహ్వానించండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి నరసయ్య,, జిల్లా ఫారెస్ట్ అధికారి చక్రపాణి, పురావస్తు శాఖ ఏడి రజిత, ఎండోమెంట్ ప్రతినిధి వెంకటేశ్వర్లు, ఆరె పద్మ నాబన్, జ్యోతి కేశవ, హరికృష్ణ, అయ్యప్ప, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బుధవారం సాయంత్రం నిర్వహించనున్న డాకు మహారాజు సినిమా విజయోత్సవ సభకు





అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 21:** అనంతపురం నగరం శ్రీనగర్ 80 అడుగుల రోడ్డు అయ్యప్పస్వామి దేవాలయం సమీపంలో బుధవారం సాయంత్రం నిర్వహించనున్న డాకు మహారాజు సినిమా విజయోత్సవ సభకు విచ్చేసే వారు పోలీసులతో సహకరించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ విజ్ఞప్తి చేశారు సప్తగిరి సర్కిల్, వైజంక్షన్, తెలుగుతల్లి కూడలి మీదుగా ఇటు బెంగుళూరు గానీ అటు హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు రాంనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జీ మీదుగా కాకుండా క్లాక్ టవర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి మీదుగా వెళ్లాలి ( మోస్ట్ ఇంపార్టెంట్ పర్సన్ ) పాస్ హోల్డర్లు మరియు డాకు గ్యాలరీ పాస్ హోలర్లు శ్రీనగర్ 80 అడుగుల రోడ్డు గుండా మాత్రమే విజయోత్సవ సభ వేదికకు వెళ్లాలి బుధవారం సాయంత్రం 5 గంటలలోపు పాస్ హోల్డర్లు విజయోత్సవ సభలో కేటాయించిన సీట్లలో ఆశీనులు కావాలి. వాహనాలు కూడా కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే పార్క్ చేయాలి. శ్రీనగర్ 80 అడుగుల రోడ్డుపై గానీ, రుద్రంపేట కూడలి నుండీ హైవేపైకి వెళ్లే సర్వీసు రోడ్డు వాహనాలు నిలుపరాదు విజయోత్సవ సభ ఎంట్రీ, ఎగ్జిట్ లతో పాటు పరిసరాలు కవర్ అయ్యేలా సిసికెమేరాలు మరియు డ్రోన్ కెమేరాలతో నిఘా ఉంటుంది. సభ్యతగా వ్యవహరించాలి. పాసు హోల్డర్లకు మాత్రమే విజయోత్సవ సభకు అనుమతి ఉంటుందని... పాసులు లేని వారిని ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబడదు

# జిల్లాలో జాతరలు, గ్రామ దేవర్లలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా డ్రోన్లతో నిఘా



అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 21:** జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో నిన్నటి నుండీ ఈరోజు, రేపు జరుగుతున్న గ్రామదేవర్లలో డ్రోన్లు ఎగురవేత సదరు కార్యక్రమాలలో భారీగా ప్రజలు గుమిగూడతుండటంతో గొడవలు, అల్లర్లు జరుగకుండా. దొంగతనాలు మరియు అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా డ్రోన్ల ద్వారా ఆయా పరిసర ప్రాంతాలలో పర్యవేక్షిస్తున్నారు ప్రధానంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలపై దృష్టి సారించి డ్రోన్ల విజువల్స్ ద్వారా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా చర్యలు చేపట్టిన ఆయా పోలీసులు



# డాకు మహారాజ్ విజయోత్సవ సభ ఏర్పాట్లు పరిశీలన

ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

డాకు మహారాజ్ ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి


ఎన్.బి.కె హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో ప్రచార రథం

అభిమానులు సంయనంతో ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి

అనంతపురం**(కదిలించే వార్త) జనవరి 21:** బుధవారం సాయంత్రం అనంతపురం నగరంలో జరగనున్న డాకు మహారాజు సినిమా విజయోత్సవ ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. హీరో



నందమూరి బాలకృష్ణ నటించిన ఈ సినిమా ఇటీవల గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఈ నేపథ్యంలో అనంతపురంలో విజయోత్సవ సభను నిర్వహిస్తున్నారు. మొదట్లో ఈ సినిమాకు సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ కు భారీ ఏర్పాట్లు చేశారు. అయితే తిరుపతిలో తొక్కిసలాట ఘటన నేపథ్యంలో కార్యక్రమం రద్దయింది. అనంతరం చిత్ర యూనిట్ తో పాటు హీరో నందమూరి బాలకృష్ణ ఖచ్చితంగా విజయోత్సవ సభ అనంతపురంలోనే నిర్వహించాలని భావించారు. ఇందులో భాగంగా బుధవారం సాయంత్రం అనంతపురం నగరంలోని శ్రీనగర్ కాలనీ అయ్యప్ప స్వామి ఆలయ సమీపంలో విజయోత్సవ సభ జరగనుంది.



ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించారు. ఎన్.బి.కె హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో ప్రచార రథం ఏర్పాటు చేయగా... ఈ రథాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ విజయోత్సవ భారీ స్థాయిలో జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయని వివరించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారన్నారు. మరోవైపు అభిమానులు కూడా సమయనంతో ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇటీవల కొన్ని ఈవెంట్స్ నేపథ్యంలో జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకొని.. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు.

# అర్హుల గుర్తింపు లో పక్షపాతం వద్దు, అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలి.

అభివృద్దే లక్ష్యంగా – అధికారులు పని చేయండి .

ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి .

గోరంట్ల మండలంలోని అభివృద్ధి పనులు ,ప్రభుత్వ పథకాలపై చర్చ నిర్వహించిన మంత్రి సవిత గారు .



గోరంట్ల **(కదిలించే వార్త) జనవరి 21:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా కొనసాగుతున్న కూటమి ప్రభుత్వంలో ప్రజల అంచనాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని మంత్రి సవిత అన్నారు.ప్రభుత్వ పథకాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలంలోని కన్వెన్షన్ హాల్ నందు గోరంట్ల మండలం ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత గారు .ఈసందర్భంగా అన్ని శాఖల అధికారులతో రివ్వు నిర్వహిస్తూ ముఖ్యంగా ప్రజలకు త్రాగునీరు, రైతులకు సాగునీరు ,విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి అని అధికారులను ఆదేశించారు.మండలం కు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉండకూడదని డ్రైనేజ్ కాలువలు ,వాటర్ ట్యాంకులు ,ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండాలని తెలియచేసారు.ప్రజల సమస్యల కోసమే అధికారులు ఉన్నారు.అధికారులే సమస్య గా మారితే ఉపేక్షించేది లేదని మంత్రి తెలిపారు. వైద్యాధికారులు మరియు సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని ఎక్కడ కూడా అలసత్వం లేకుండా చురుకుగా ఉంటూ సీజనల్ గా వచ్చే వ్యాధుల బారిన పడకుండా చూడాలని ఆదేశించారు.గ్రామాల్లో మంచి నీరు,విద్యుత్, శానిటేషన్ విషయాలలో అధికారులు ప్రజా ప్రతినిధులు నిత్యం పర్యవేక్షించాలి. ప్రతి లబ్ధిదారునికి రేషన్ అందాలి ,రేషన్ ఇవ్వలేదు అనే ఒక్క ఫిర్యాదు కూడా రాకూడదు.ముఖ్యంగా గోరంట్ల మండలం లో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఇప్పటికే ప్రణాళికలు వేయాలని అధికారులను ఆదేశించారు.సమస్యలతో కార్యాలయంకు వచ్చే ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని తెలిపారు.సచివాలయ ఉద్యోగులు విధుల పట్ల ప్రజల సమస్యల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు ,గ్రామ సచివాలయ అధికారులు ,కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# సంకల్ప, పీఎం విశ్వకర్మ, డి ఎస్ సి,నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి.

-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ ఎ ఎస్.



అనంతపురం,**(కదిలించే వార్త) జనవరి 21:** సంకల్ప, పీఎం విశ్వకర్మ, డిఎస్సీ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అధికారులకు ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్ లో జిల్లా నైపుణ్య కమిటీ (డిస్టిక్ స్కిల్ కమిటీ) సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్మెంట్ మిషన్ సామర్థ్యం పెంపుందేలా చూడాలని జిల్లా లో నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున జరిగేలా చూడాలన్నారు. సంకల్ప, పీఎం విశ్వకర్మ, డిఎస్సీ తదితర కార్యక్రమాలనుపై చర్చించి జిల్లా నైపుణ్య అభివృద్ధికి ప్రణాళికను తయారు చేసేందుకు కావలసిన చర్యలు తీసుకోవాలన్నారు. సంకల్ప ద్వారా నైపుణ్యాభివృద్ధి కార్యకలాపాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఎక్కువమందిని శిక్షణ ఇచ్చేటట్లు, సెంటర్లు పెంచే విధంగా చూడాలని తెలిపారు. దీనికి సంబంధించి నివేదికలు తయారు చేయాలని,శిక్షణ ఇచ్చిన తర్వాత వారికి కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా జాబ్ మేళా నిర్వహించాలని తెలిపారు. ఈ జాబ్ మేళా నందు రీజనల్, జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనే విధంగా చూడాలన్నారు. ప్రతినెలా జాబ్ మేళా నిర్వహించేలా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. జాబ్ మేళా నిర్వహించుటకు ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కమిటీలోని సభ్యులందరికీ అనంతపురం జిల్లా నుండి మంచి నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాలు పెద్ద ఎత్తున జరగాలని దీనికి అందరూ కృషి చేయాలని తెలిపారు. డిఎస్సీ కమిటీ సభ్యులందరికీ మెరుగైన కమ్యూనికేషన్ కోసం డిఎస్సీ వాట్సాప్ సమూహం ఏర్పాటు చేయాలని సూచించారు. స్కిల్స్ సెన్సెస్ పూర్తిచేసే విధంగా చూడాలని, ఆటోమోటివ్ మరియు మైనింగ్ రంగాల కోసం సమగ్ర శిక్షణా కోర్సులను అభివృద్ధి చేసి, వాటిని అమలు చేయాలని తెలిపారు. కియా సంస్థ ద్వారా 1900 మందికి శిక్షణ ఇస్తున్నామని ప్రతి నెల దాదాపుగా 240 మంది వరకు శిక్షణ పూర్తి చేసుకొని వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతున్నది తెలిపారు.

**ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న,**

స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి,సాంఘిక సంక్షేమ శాఖ జెడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా ఉపాధి కల్పన అధికారిని కళ్యాణి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీధర్ , డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, ఇడి బి సి వెల్ఫేర్ అధికారి , ఆర్ డి టి, కియో, ఇతర సంస్థల ప్రతినిధులు,పాలిటెక్నిక్, ఐటిఐ ప్రిన్సిపల్స్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# గిరిజనులకు అండగా జాతీయ షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ పనిచేస్తుంది.

-గిరిజనుల సంక్షేమ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 250 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది.

-జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ మెంబర్ శ్రీ జాతు హుస్సేన్.



పుట్టపర్తి,**(కదిలించే వార్త) జనవరి 21:** గిరిజనులకు అండగా షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ పనిచేస్తుంది అనిజాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ మెంబర్, జాతు హుస్సేన్ పేర్కొన్నారు. మంగళవారం శ్రీ సత్య సాయి జిల్లాలో ఒక్కరోజు పర్యటనలో భాగంగా కదిరి, ముదుగుబ్బ మండలాలలో, పలు తండాలను సందర్శించి అనంతరం పుట్టపర్తి కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధ్యక్షతన, జిల్లాలో షెడ్యూల్డ్ తెగల సమగ్ర అభివృద్ధికి విద్యా కార్యక్రమాలు, జీవనోపాధి కోసం, ఆర్థిక మద్దతు, పథకాలు, అట్రాసిటీ నివారణ చట్టం, అటవీ హక్కుల చట్టం, తండాల్లో మౌలిక వసతులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వి రత్న, డిఆర్ఓ విజయసారథి, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, ఆర్డీవోలు, సువర్ణ, మహేష్, శర్మ, ఆనంద్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు జిల్లాలోని వివిధ శాఖల హెచ్ ఓ డి లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషన్ మెంబర్ మాట్లాడుతూ జిల్లాలో పలు తాండాలలో అనేక సమస్యలతో తాండ ప్రజలు ఉన్నారని. వారి సమస్యలు పరిష్కరించవలసిందిగా అధికారులను ఆదేశించారు. భారత రాజ్యాంగ అందించిన రక్షిత యంత్రాంగం ప్రకారం గిరిజనుల ప్రయోజనాలను పరిరక్షించడం, సంక్షేమం మరియు అభివృద్ధి పథకాలను అమలు చేయడం ద్వారా అధికారుల కృషి ఎంతో అవసరమని తెలిపారు రాజ్యాంగం 89వ చట్టం సవరణ ద్వారా 2003 లో షెడ్యూల్డ్ తెగల కొరకు జాతీయ కమిషన్ పనిచేస్తుందని ఆయన తెలిపారు. గిరిజన వర్గాలకు సంబంధించిన పరిరక్షణలను ఉల్లంగింపు వినుతులు స్వీకరించి ప్రభుత్వానికి మా కమిషన్ దిశ నిర్దేశం చేస్తుందని తెలిపారు. అట్టడుగు వర్గాల అభివృద్ధికి జిల్లా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. గిరిజనుల ఆరోగ్య సంరక్షణ చెరువ చేయడంతో పాటు వ్యాధి- కేంద్రీక ఆరోగ్య సంరక్షణకు మించి గిరిజనుల ఆరోగ్యం అభివృద్ధికి జిల్లా వైద్య శాఖ ప్రత్యేక కృషి చేయాలని తెలిపారు. అట్రాసిటీ నివారణ చట్టం పటిష్టంగా అమలు చేయాలని అధికారులు ఆదేశించారు. అన్ని తండాల కాలనీలలో రోడ్లు, విద్యుత్తు, త్రాగునీరు, మంచి గృహాలను, నిర్మించాలని అధికారులు ఆదేశించారు. అత్యధిక గిరిజనులు ఉన్న ప్రాంతాలను పంచాయతీలుగా, సచివాలయాలుగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సుమారు పలు సమస్యలపై వినతులు స్వీకరించడం జరిగిందని వాటిని మీ పరిధిలో ఉన్న వాటిని క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు సంక్షేమ ఫలాలను గిరిజనులకు అందించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై మా కమిషన్ ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. పలు సమస్యలతో కార్యాలయంలో వచ్చిన గిరిజనులను మానవ దృక్పథంతో వారి సమస్యను ఆలకించి పరిష్కరించే దిశగా మీరు కృషి చేయాలని తెలిపారు, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని వాటిని అట్టడుగు వర్గాలైన గిరిజనులను అభివృద్ధి చేయడంలో అధికారులు కృషి చేయాలని తెలిపారు. మరల మూడు నెలలలో క్షేత్రస్థాయిలో నా పర్యటన ఉంటుందని తెలిపారు. వివిధ గిరిజన సంఘాల నుంచి వినుతుల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఉన్నత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నందినేని దేవప్రసాద్ ఆశయాలను నిలపెడతాము.

-ప్రసాద్ పేరుతో కోడిమి జర్నలిస్ట్ కాలనీలో గ్రంధాలయం ఏర్పాటు చేస్తాము.

-మచ్చా రామలింగారెడ్డి

రాష్ట్ర అధ్యక్షులు, ఏపీడబ్ల్యూజేయు.



అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 21:** నందినేని దేవప్రసాద్ ఆశయాలను నిలపెడతామని ప్రెస్ క్లబ్ కోసం దేవప్రసాద్ అహర్నిశలు శ్రమించడాని కొడిమి జర్నలిస్టు కాలనీలో నందినేని దేవప్రసాద్ పేరుతో గ్రంధాలయం నిర్మిస్తామని మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ తెలిపారు. ఈ రోజు ఉదయం అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ లో నందినేని దేవప్రసాద్ సంస్కరణ సభను అనంతపురం జిల్లా ప్రెస్ క్లబ్ కమిటీ వారు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మచ్చా రామలింగారెడ్డి పాల్గొని నందినేని దేవప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, రెండు నిమిషాల మౌనం వహించారు. మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ నందినేని దేవప్రసాద్ 30 సంవత్సరాలుగా జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతూ జర్నలిస్టు గానే ఊపిరి విడిచారని దేవప్రసాద్ ను జర్నలిస్టులు తేజప్రసాద్ అని పిలిచేవారని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు సీనియర్ జర్నలిస్ట్ ఆజాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు తలారి రామాంజనేయులు జిల్లా జర్నలిస్ట్ అధ్యక్షులు రామాంజనేయులు ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇంచార్జ్ భాస్కర్ రెడ్డి నాయుడు, రామకృష్ణ సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంభూపాల్ సిపిఐ కార్యదర్శి జాఫర్ సిపిఎం జిల్లా కార్యదర్శి రవిచంద్ర ఎలక్ట్రానిక్ మీడియా సుధాకర్, కేశవ, రవి, శివారెడ్డి, విరాశేకర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు దాస్, చంద్రశేఖర్, కృష్ణ, మార్కండేయులు, లోకరాజు, సొసైటీ కార్యదర్శి విజయరాజు, బాలు, నగేష్, రాము, రాజేష్, ప్రకాష్, మారుతి, ప్రసాద్, దాదు, మురళి, రవి, భాస్కర్, హనుమంత్ రెడ్డి, ఉమ్మడి అనంతపురం జిల్లా సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు, ఫోటో గ్రాఫర్లు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు, దేవప్రసాద్ స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# టీసీఎస్ లాభం 12,380 కోట్లు

TATA CONSULTANCY SERVICES

దేశీయ ఐటీ దిగ్గజం టీసీఎస్ అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.12,380 కోట్ల నికర లాభం ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే సమయంలో నమోదైన రూ.11,058 కోట్ల లాభంతో పోలిస్తే 11.95 శాతం ఎగబాకింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 5.6 శాతం ఎగబాకి రూ. 60,583 కోట్ల నుంచి రూ.63,973 కోట్లకు చేరుకున్నట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. సెప్టెంబర్ త్రైమాసికంలో నమోదైన రూ.64,259 కోట్లతో పోలిస్తే భారీగా తగ్గింది. గత త్రైమాసికంలో కొత్తగా 10.2 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లు వచ్చాయని కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివాసన్ తెలిపారు.

సంస్థకు భారత్ నుంచి సమకూరిన ఆదాయంలో 70 శాతం పెరుగుదల నమోదైంది. మొత్తం ఆదాయంలో ఈ వాటా 9 శాతంగా ఉన్నది.

గత త్రైమాసికంలో బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగాల నుంచి 3.2 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లు లభించాయి.

గత మూడు నెలల్లో సంస్థ నుంచి 5 వేల మంది సిబ్బంది వెళ్లిపోయారు. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 6.07 లక్షలుగా ఉన్నారు.

ఉద్యోగుల వలసలు 13 శాతంగా నమోదయ్యాయి.

ఈ ఏడాది కొత్తగా క్యాంపస్‌ల నుంచి 40 వేల మందిని నియమించుకోనున్న సంస్థ..వచ్చే ఏడాది దీనికంటే అధికంగా రిక్రూట్ చేసుకోనున్నది.

ప్రస్తుత సంవత్సరానికిగాను ప్రతిషేరుకు రూ.66 ప్రత్యేక డివిడెండ్‌ను కలుపుకొని మొత్తంగా రూ.76 డివిడెండ్‌ను చెల్లించనున్నది.

# దేశ నిర్మాణమే మా ప్రధాన లక్ష్యం

## చైర్మన్ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన ఎల్ అండ్ టీ సంస్థ

ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్‌అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా 'ఎప్పుడూ ఇంట్లోనే ఉంటూ ఏం చేస్తారు..? ఎంతసేపని భార్య ముఖం తదేకంగా చూడగలరు? ' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆయన వ్యాఖ్యలపై నెట్టింట తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పలువురు సెలబ్రిటీలు సైతం ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎల్ అండ్ టీ చైర్మన్ చేసిన వ్యాఖ్యలపై కంపెనీ స్పష్టతనిచ్చింది. దేశ నిర్మాణమే తమ సంస్థ ప్రధాన లక్ష్యం అని పేర్కొంది. గత ఎనిమిది దశాబ్దాలకు పైగా భారతదేశ మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, సాంకేతిక సామర్థ్యాలను ఎల్ అండ్ టీ మెరుగుపరిచిందని వివరించింది. అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే క్రమంలో అసాధారణ ఫలితాలు సాధించాలంటే అసాధారణమైన కృషి అవసరమని పేర్కొంది. ఈ విస్తృత లక్ష్యాన్నే చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తాయని వివరణ ఇచ్చింది.

**వారానికి 90 గంటలు పని చేయాలన్న ఎల్‌అండ్‌టీ చైర్మన్**



ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్‌అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఎల్‌అండ్‌టీ ఉద్యోగులతో ఇటీవల ఆన్‌లైన్‌లో సుబ్రహ్మణ్యన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంస్థలో వారానికి ఆరు రోజుల పని విధానాన్ని అమలు చేయడాన్ని ఓ ఉద్యోగి ప్రశ్నించారు. దీనికి సమాధానంగా.. 'ఆదివారాలు కూడా మీతో పని చేయించలేకపోతున్నందుకు నేను బాధపడుతున్నాను. మీతో ఆదివారాలు సైతం పని చేయిస్తే చాలా సంతోషపడతాను. ఎందుకంటే, నేను ఆదివారాలు కూడా పని చేస్తున్నాను. ఎంత సేపు ఇంట్లో కూర్చుంటావు? ఎంతసేపు నీ భార్యను అలా తదేకంగా చూస్తూ ఉండగలవు? ఆఫీసుకు వెళ్లి పని చేయడం ప్రారంభించు' అని ఆయన వ్యాఖ్యానించారు. అంతటితో ఆగని సుబ్రహ్మణ్యన్.. వారానికి 90 గంటలు పని చేయాలని సైతం ఆయన సెలవిచ్చారు. తాను ఒక చైనా వ్యక్తితో మాట్లాడానని, చైనా కార్మికులు వారానికి 90 గంటలు పని చేస్తారని, అమెరికన్లు 50 గంటలే పని చేస్తారు కాబట్టి కొన్ని రోజుల్లో అమెరికాను చైనా దాటేస్తుందని ఆ వ్యక్తి చెప్పినట్టు సుబ్రహ్మణ్యన్ చెప్పుకొచ్చారు. 'మీరు కూడా ప్రపంచంలో ఉన్నత స్థాయిలో ఉండాలంటే వారానికి 90 గంటలు పని చేయాల్సిందే. ముందుకొచ్చి పని చేయండి' అని ఆయన పిలుపునిచ్చారు. ఆయనపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఉద్యోగుల వ్యక్తిగత జీవితాలను చిన్నచూపు చూసేలా ఆయన మాట్లాడుతున్నారని విమర్శిస్తున్నారు.

### సైబర్ మోసాల పట్ల

# అప్రమత్తంగా ఉండాలి -ఏసీబీ సతీష్ బాబు

### – బెల్ట్ షాపులు, గుడుంబా అమ్మకాలు పూర్తిస్థాయిలో నివారించాలి



ఆత్మకూర్ **(కదిలించే వార్త) జనవరి 21:** సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలను పూర్తిస్థాయిలో నియంత్రించవచ్చని పరకాల ఏసిపి సతీష్ బాబు అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో కార్డెన్ సెర్చ్ లో భాగంగా పరకాల ఏసిపి సతీష్ బాబు, ఆత్మకూరు సీఐ సంతోష్, పరకాల సిఐ క్రాంతి కుమార్, ఆత్మకూర్ శాయంపేట పర్కాల ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్ళు, పోలీసులు ఇంటింటి తనిఖీలు నిర్వహించారు. 25 వాహనాలకు ధ్రువీకరణ పత్రాలు, అది వాహనాలకు 32 వందల పెనాల్టీ వేశారు. గుడుంబా విక్రయదారులు కావటి లక్ష్మీనరసు, ఆశ్మీరా వెంకటేష్, నుంచి గుడుంబా స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు. అనంతరం ఎసిపి మాట్లాడుతూ ప్రజలకు ఏ అవసరం వచ్చిన






డయల్ 100 కు, ఫోర్ జి నివారణ, సైబర్ మోసాలకు ప్రజలు మోసపోవద్దని ఎవరైనా మోసానికి గురైతే వెంటనే 1930 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. అనుమానితులు గ్రామాల్లో తిరుగుతుంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మీ గ్రామస్తులు అందరూ కలిసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అప్పుడే పూర్తి స్థాయిలో నేరాలు నియంత్రణ జరుగుతుందన్నారు. గ్రామస్తులు ఎప్పటికప్పుడు పోలీసు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్డెన్ సర్చ్ లో వంద మంది పోలీసులు పాల్గొన్నారు.

### దళిత మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన (ఫోక్సో) కేసులో

# ఒకరికి 5 సంవత్సరాల జైలు శిక్ష, రూ. వెయ్యి జరిమాన

### బాధితురాలకు రూ. 2 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి ఆదేశాలు

### ఈమేరకు అనంతపురం ఫోక్సో ట్రైల్ కేసుల కోర్టు తీర్పు వెలువరింపు

అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 21:** దళిత మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన (ఫోక్సో) కేసులో గుంతకల్లు పట్టణానికి చెందిన షేక్ షేక్షావలి ఏ అంగడి వలికి 5 సంవత్సరాల జైలు శిక్ష, రూ. వెయ్యి జరిమాన విధిస్తూ అనంతపురం ఫోక్సో ట్రైల్ కేసుల కోర్టు తీర్పు వెలువరించింది. అదేవిధంగా. బాధితురాలకు రూ. 2 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. వివరాలు. గుంతకల్లు పట్టణంలో షేక్ షేక్షావలి ఏ అంగడి వలి చిన్న కొట్టు నిర్వహించేవాడు. 2020 వ సంవత్సరం జనవరి 16 తేదీన ఓ ఏడేళ్ల మైనర్ బాలిక సదరు అంగడికి చాక్లెట్ కొనుక్కోవడానికి వెళ్లింది. ఆ చిన్నారికి మాయ మాటలు చెప్పి తన అంగడి లోపలికి పిలిచాడు. ఒడిలో కూర్చోబెట్టుకుని అసభ్యంగా ప్రవర్తించాడు. ఆ చిన్నారి భయపడి గట్టిగా అరుచుకుంటూ తల్లి వద్దకు వెళ్లి జరిగిన విషయం తెలియజేసింది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు అప్పటి గుంతకల్ 2 టౌన్ సి.ఐ .చిన్న గోవిందు కేసు నమోదు చేశారు. ఆతర్వాత ఈ కేసును అప్పటి డీఎస్పీ గుంతకల్లు డీఎస్పీ ఖాసిం సాబ్ దర్యాప్తు చేశాడు. అనంతపురంలో చార్జిషీటు దాఖలు చేశారు. సమగ్రంగా విచారించిన జడ్జి రాజ్యలక్ష్మి షేక్ షేక్షావలి ఏ అంగడి వలికి 5 సంవత్సరాల జైలు శిక్ష, రూ. వెయ్యి జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు. అదేవిధంగా... బాధితురాలకు రూ. 2 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసును ఈశ్వరమ్మ ప్రాసిక్యూషన్ తరపున వాదించారు




జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు కోర్టు మానిటరింగ్ సిస్టం సి.ఐ వెంకటేష్ నాయక్ , గుంతకల్ 2 టౌన్ సి.ఐ మస్తాన్ ల పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఆఫీసర్ ఏఎస్సై శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు నాగార్జున, ఉదయ్ నాయక్ లు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరచి నిందితునికి శిక్ష పడేందుకు తమ వంతు కృషి చేశారు. అప్పటి డీఎస్పీ, సి.ఐ లతో పాటు నిందితుడికి శిక్షపడేందుకు సహకరించిన వీరందర్నీ జిల్లా ఎస్పీ అభినందించారు.


# మార్కెట్లకు బ్లూ-చిప్ దెబ్బ

**అమ్మకాల ఒత్తిడిలో బడా షేర్లు**
**సెన్సెక్స్ 528, నిఫ్టీ 162 పాయింట్లు**

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాలకు లోనయ్యాయి. మార్కెట్ హెవీ వెయిట్ షేట్లర్లైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికానికి (అక్టోబర్-డిసెంబర్)గాను ప్రకటించే ఆర్థిక ఫలితాలు ఎలా? ఉంటాయోనన్న భయాందోళనలు మదుపరులను వెంటాడాయి. అలాగే తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. పేలవమైన చైనా రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలు, అమెరికా బాండ్లలో అమ్మకాల ఒత్తిడి కూడా నష్టపర్చాయి. ఈ క్రమంలోనే అంతా పెట్టుబడుల ఉపసంహరణకు తెగబడ్డారు. దీంతో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 528.28 పాయింట్లు లేదా 0.68 శాతం పడిపోయి 78వేల మార్కుకు దిగువన 77,620.21 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 605.57 పాయింట్లు క్షీణించడం గమనార్హం. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 162.45 పాయింట్లు లేదా 0.69 శాతం దిగజారి 23,526.50 వద్ద ముగిసింది.

**సెన్సెక్స్ 30 షేర్లలో..**

టాటా స్టీల్, జొమాటో, ఎల్‌అండ్‌టీ, టాటా మోటర్స్, అదానీ పోర్ట్స్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు ప్రధానంగా సెన్సెక్స్‌లో నష్టాలను చవిచూశాయి. దేశీయ ఐటీ రంగ దిగ్గజ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) అక్టోబర్-డిసెంబర్‌కుగాను 11.95 శాతం వృద్ధితో రూ.12,380 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. అయితే మార్కెట్ ముగిశాక ఈ ఆర్థిక ఫలితాలు వెలువడ్డాయి. దీంతో ఆ షేర్‌పై ఈ ప్రభావం లేకుండాపోయింది. ఇక నెస్లే, హిందుస్థాన్ యునీలివర్, ఎంఅండ్ఎం, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, భారతీ




ఎయిర్‌టెల్ షేర్లు పుంజుకున్నాయి.

**రంగాలవారీగా..**

రియల్టీ 2.90 శాతం, చమురు-గ్యాస్ 2.19 శాతం, ఎనర్జీ 1.83 శాతం, పవర్ 1.68 శాతం, క్యాపిటల్ గూడ్స్ 1.54 శాతం, బీఎస్ఈ ఫోకస్డ్ ఐటీ 1.14 శాతం చొప్పున నష్టపోయాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 1.17 శాతం, మిడ్‌క్యాప్ 0.96 శాతం మేరకు పడిపోయాయి. కాగా, ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా, జపాన్, చైనా, హాంకాంగ్ సూచీలు నష్టపోయాయి. ఐరోపా మార్కెట్లు మిశ్రమంగా ట్రేడ్ అవుతున్నాయి.

### వారాంతంలో కూడా భారీ నష్టాలు

# ఆల్‌టైం కనిష్టానికి రూపాయి



దేశీయ స్టాక్ మార్కెట్లు వారాంతంలో (జనవరి 10న) భారీ నష్టాలతో ముగిశాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 241 పాయింట్లు పడిపోయి 77,378.62 వద్దకు చేరుకోగా, నిఫ్టీ 95 పాయింట్లు తగ్గిపోయి 23,431కు చేరింది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 769 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 1160 పాయింట్లు పతనమయ్యాయి. దీంతో మదుపర్లు ఒక్కరోజులోనే లక్షల కోట్ల రూపాయలను నష్టపోయారు. మధ్యాహ్నం 3 గంటలకు 779 షేర్లు పురోగమించగా, 3,173 షేర్లు క్షీణించాయి. 93 షేర్లు మారలేదు.

**కరెన్సీ బలహీనత**

ఈ క్రమంలోనే 52 వారాల గరిష్టాన్ని నమోదు చేసిన స్టాక్‌ల సంఖ్య 99 కాగా, 52 వారాల కనిష్ట స్థాయిని నమోదు చేసిన స్టాక్‌ల సంఖ్య 255గా ఉంది. అప్పర్ సర్క్యూట్‌లో మొత్తం 166 షేర్లు, లోయర్ సర్క్యూట్‌లో 366 షేర్లు ట్రేడయ్యాయి. వ్యవసాయేతర పేరోల్స్ నివేదిక నేపథ్యంలో డాలర్ పుంజుకుంది. దీంతో ప్రాంతీయ కరెన్సీ బలహీనత పెరిగింది. ఈ నేపథ్యంలో డాలర్‌తో పోలిస్తే భారతీయ రూపాయి ఆల్ టైమ్ కనిష్ట స్థాయి 85.9400కి చేరుకుంది.

**టాప్ 5 లాసింగ్ స్టాక్స్**

ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 3 గంటలకు టాప్ గెయినర్లుగా టెక్ మహీంద్రా, టెక్నాలజీస్, విప్రో, ఇన్ఫోసిస్ ఉండగా, టాప్ లూజర్స్ స్టాక్స్‌లలో శ్రీరామ్ ఫైనాన్స్, ఇండస్ఇండ్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఉన్నాయి. దీంతో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 2.08 శాతం తగ్గి 54,585.75 వద్ద ముగిసింది. మరోవైపు, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.61 శాతం నష్టాలతో 17,645.55 వద్ద ముగిసింది. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 3 గంటలకు టాప్ గెయినర్లుగా, టెక్ మహీంద్రా, టెక్నాలజీస్, విప్రో, ఇన్ఫోసిస్ ఉండగా, టాప్ లూజర్స్ స్టాక్స్‌లలో శ్రీరామ్ ఫైనాన్స్, ఇండస్ఇండ్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఉన్నాయి. దీంతో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 2.08 శాతం తగ్గి 54,585.75 వద్ద ముగిసింది. మరోవైపు, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.61 శాతం నష్టాలతో 17,645.55 వద్ద ముగిసింది.

**ఇక రంగాల వారీగా చూస్తే..**

రంగాల వారీగా నిఫ్టీ ఐటీ లాభాలలో అగ్రగామిగా 3.44 శాతం పెరిగింది. మీడియా (3.59 శాతం తగ్గింది), రియాల్టీ (2.77 శాతం తగ్గింది), బ్యాంక్ (2.72 శాతం తగ్గింది). హెల్త్‌కేర్ (2.21 శాతం) తగ్గింది. టెక్ స్టాక్‌లు కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, బేరిష్ సెంటిమెంట్‌ను ప్రతిబింబిస్తూ మెటల్స్, ఫైనాన్షియల్స్ ఒత్తిడిలోకి వెళ్లాయి.

**ప్పందాలు..**

గుజరాత్ ఫ్లోరోకెమికల్స్ లిమిటెడ్ కంపెనీ అనుబంధ సంస్థ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ద్వారా విదేశీ అనుబంధ సంస్థను విలీనం చేయడం గురించి ఎక్స్ఛేంజీకి తెలియజేసింది. డిష్‌మాన్ కార్బోజెన్ ఎమెసిస్ లిమిటెడ్ తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థగా ప్రకటించింది. బెంగళూరులో రూ. 700 కోట్ల భూ సేకరణ తర్వాత పురవంకర షేర్లు 2.22% పడిపోయాయి. పురవంకర షేర్లు 2.22% తగ్గి రూ. 362.70 వద్ద ట్రేడయ్యాయి. రూ. 700 కోట్ల ఆదాయంతో గృహనిర్మాణ ప్రాజెక్టును నిర్మించేందుకు కంపెనీ బెంగళూరులో 3.63 ఎకరాల భూమిని సేకరించింది.

# ఇండియాఏఐతో మైక్రోసాఫ్ట్ జట్టు


### 2026 నాటికి 5 లక్షల మందికి 'ఏఐ'లో శిక్షణ

### మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రెసిడెంట్ చందోక్ వెల్లడి

కేంద్ర ప్రభుత్వానికి చెందిన కృత్రిమ మేధ (ఏఐ) ప్రాజెక్ట్ 'ఇండియాఏఐ'తో అమెరికన్ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ చేతులు కలిపింది. ఈ భాగస్వామ్యంలో దేశంలోని విద్యార్థులు, టీచర్లు, డెవలపర్లు, ప్ర?భుత్వ అధికారులు, మహిళా పారిశ్రామికవేత్తలు సహా మొత్తం 5 లక్షల మందికి ఏఐలో శిక్షణ ఇవ్వనున్నట్లు మైక్రోసాఫ్ట్ ఇండియా, దక్షిణాసియా ప్రెసిడెంట్ పునీత్ చందోక్ వెల్లడించారు. "భారత్‌లో 20 లక్షల మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు గత ఏడాదే ప్రకటించాం. ఇప్పటికే 24 లక్షల మందికి శిక్షణ అందించాం. వచ్చే ఐదేళ్లలో కోటి మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తాజాగా ప్రకటించడం జరిగింది. ఇందుకోసం ఇండియాఏఐ మిషన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకు న్నాం. ఈ ఒప్పందంలో భాగంగా 5 లక్షల మందికి శిక్షణ అందిస్తాం" అని చందోక్ పేర్కొన్నారు. తాజా ఒప్పందంలో భాగంగా మైక్రోసాఫ్ట్ 10 రాష్ట్రాలోని 20 నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్ఎస్‌టీఐ), ఎన్ఐఈఎల్ఐటీ సెంటర్లలో ఏఐ ప్రొడక్టివిటీ ల్యాబ్స్‌ను మైక్రోసాఫ్ట్ ఏర్పాటు చేయనుంది. ఈ కేంద్రాల ద్వారా 20,000 మంది టీచర్లకు ఏఐ ఫండమెంటల్స్ శిక్షణ ఇవ్వడంతోపాటు 200 ఐటీఐల్లో 1,00,000 మంది విద్యార్థులకు ఫౌండేషన్ ఏఐ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు కంపెనీ వెల్లడించింది. అలాగే, 'ఏఐ క్యాటలిస్ట్స్' పేరుతో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని సైతం ఏర్పాటు చేయనున్నట్లు చందోక్ వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా గ్రామాల్లో ఏఐ ఆవిష్కరణలను ప్రోత్సహించడంతోపాటు లక్ష మంది ఏఐ డెవలపర్లకు మద్దతివ్వనున్నారు. సమాజానికి పనికివచ్చే పరిష్కారాల అభివృద్ధిని ప్రోత్సహించనున్నారు.

**సరికొత్త ఆవిష్కరణల కోసంకృషి చేయాలి: నాదెళ్ల**





కృత్రిమ మేధలో సరికొత్త ఆవిష్కరణల కోసం భారత్ కృషి చేయాలని, సొంత ఫౌండేషనల్ మోడల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలని మైక్రోసాఫ్ట్ సారథి సత్య నాదెళ్ల అన్నారు. కానీ, ఇందుకు పెట్టుబడుల లేమి ప్రధాన అవరోధమని, ఒక్క పురోగతి మొత్తం స్థితిగతులను మార్చగలదన్నారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఏఐ టూర్ రెండో రోజు (బుధవారం) నాదెళ్ల ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయ భాషలు, ఏఐ ద్వారా పారిశ్రామిక పరివర్తనం అంశాల్లో భారత్ గొప్పగా కృషి చేయాలన్నారు. ప్రస్తుతం భారత్ గూగుల్, ఓపెన్ ఏఐ తదితర సంస్థలు అభివృద్ధి చేసిన ఏఐ ఇంజన్లు లేదా ఫౌండేషనల్ మోడల్స్‌ను ఉపయోగించుకుంటోంది.

## సంపాదకీయం

# యూజీసీ సంస్కరణల మంచీచెడూ!

విశ్వవిద్యాలయాల నిధుల సంఘం (యూజీసీ) ఇటీవల యూజీ, పీజీ కోర్సులకు సంబంధించి 'కనీస బోధనా ప్రమాణాల' ముసాయిదా నిబంధనలు 2024ను తీసుకువచ్చింది. విద్యార్థులకు విద్యా సంబంధమైన విషయాల పట్ల మరింత స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కల్పించడం, నిబంధనలను సరళతరం చేయడం, ఏకరీతిగల విద్యా ప్రమాణాలు తీసుకురావడం, దేశీయ ఉన్నత విద్యను అంతర్జాతీయ ప్రమాణాలతో అనుసంధానం చేయడం వంటి బహుముఖ లక్ష్యాలతో ఈ నిబంధనలు రూపొందించారు. భారతదేశంలోని అన్ని రాష్ట్ర, కేంద్ర, ప్రైవేట్, డీమ్డ్ ఉన్నత విద్యా సంస్థలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. దేశీయ ఉన్నత విద్యా సంస్థలు ఏ మేరకు ఈ సంస్కరణలను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయో, వాటివల్ల ఒనగూరే ప్రయోజనాలు, సవాళ్ళు ఏమిటో ఇప్పుడు పరిశీలించాల్సి ఉంది. సమర్థత గల విద్యా సంస్థల కోసం ప్రతిపాదించిన 'ద్వివార్షిక ప్రవేశాలు', విద్యార్థులకు సంవత్సరానికి రెండుసార్లు విద్యాసంస్థలలో ప్రవేశం పొందే అవకాశాన్ని కల్పిస్తాయి. విద్యాసంస్థలలో పరీక్షల ఆలస్యం వలన గాని, వ్యక్తిగత, మరే ఇతర కారణాల వలన గాని ఏ విద్యార్థి అయినా విద్యా సంవత్సర ప్రారంభంలో ప్రవేశం పొందలేకపోతే అలాంటి వారికి ఈ ప్రతిపాదన ఉపయోగపడుతుంది. దేశీయ ఉన్నత విద్యాసంస్థల లోకి విదేశీ విద్యార్థులను ఆకర్షించడానికి, తద్వారా విదేశీమారక ద్రవ్యాన్ని సంపాదించడానికి ఈ చర్య ఉపయోగపడడమే గాక దేశీయ ఉన్నత విద్యా సంస్థలు మెరుగైన గ్లోబల్ ర్యాంకులు సాధించడంలో తోడ్పడుతుంది. అయితే ఉన్నత విద్యా సంస్థలు అందిస్తున్న ప్రోగ్రామ్స్‌లో ప్రవేశాలు లేక సతమతమవుతున్న ప్రస్తుత పరిస్థితులలో ఈ విధానం ఏ విధంగానూ ఉపయోగం కాదు అనే విమర్శ కూడా ఉంది. ముఖ్యంగా అధ్యాపకుల పైన మరింత భారం పడే అవకాశం ఉంది. యూజీసీ ప్రతిపాదించిన 'వికేంద్రిత విద్యార్థి హాజరు విధానం' వల్ల ఉన్నత విద్యా సంస్థలు వారు అందించే ప్రోగ్రాముల అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల హాజరు విధానాలు నిర్ణయించుకునే స్వావలంబనను పొందుతాయి. ఈ విధానం వ్యక్తిగత హాజరు కంటే అభ్యాస ఫలితాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఉన్నత విద్యలో నాణ్యతా ప్రమాణాలను పెంచడంలో దోహదపడుతుంది. ఈ ప్రతిపాదన వినూత్నమైన బోధన విధానాలకు వెసులుబాటు కల్పిస్తుంది. అంతేగాక, ఆన్‌లైన్ కోర్సులు, ఇంటర్న్‌షిప్ వంటి ప్రత్యామ్నాయ అభ్యాస పద్ధతులకు పెద్దపీట వేస్తుంది. అయితే, ఈ విధానం వల్ల విద్యా సంస్థల హాజరు విధానాల మధ్య సారూప్యత కొరవడి, విద్యార్థులు, యాజమాన్యాలు, తల్లిదండ్రులు గందరగోళానికి గురయ్యే అవకాశమూ ఉంది. విద్యాసంస్థలు హాజరు విధానాలు అతిసులభతరంగానో లేదా బాగా కఠినంగానో రూపొందించి ఆ విధంగా విద్యార్థుల ప్రయోజనాలు దెబ్బతీసే అవకాశం ఉంది. హాజరుకు తక్కువ ప్రాధాన్యత ఇవ్వడం వల్ల విద్యార్థుల అభ్యాసం, క్రమశిక్షణ వంటి అంశాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది యూజీసీ ప్రతిపాదిత 'బహుళ ప్రవేశ, నిష్క్రమణ విధానం' విద్యార్థులకు నిర్దిష్ట దశల వద్ద (సర్టిఫికేట్, డిప్లొమా, డిగ్రీ) ఒక ప్రోగ్రామ్ నుంచి నిష్క్రమించే అవకాశాన్ని కల్పించడమే గాక, వారి వ్యక్తిగత, ఆర్థిక, లేదా వృత్తిపరమైన అవసరాలను పూర్తి చేసుకున్న తరువాత కాలంలో తిరిగి ఆయా ప్రోగ్రాముల్లో ప్రవేశించేందుకు కూడా వీలు కల్పిస్తుంది. ఈ విధానం నిరంతర విద్యను ప్రోత్సహిస్తుంది. ఇది ముఖ్యంగా కార్మిక, పేద, బడుగు, బలహీన వర్గాలకు ప్రయోజనకరం. అయితే క్రెడిట్ బదిలీల నిర్వహణ, వివరమైన విద్యార్థి సంబంధిత రికార్డులను నిర్వహించడం, పాఠ్యాంశాలు ఏకరీతిని కొనసాగించడం వంటి అంశాలు పాలనా భారాన్ని పెంచుతాయి. గ్యాప్ తరువాత విద్యార్థులను తిరిగి సంఘటితం చేయడం కష్టం కావచ్చు.


# పెద్దల పలువరస పక్కాగా...

పెద్ద వయసులో దంత సమస్యలు సహజమే! అయితే వాటిని సరిదిద్దడానికి దవడల అరుగుదల, ఇతరత్రా ఆరోగ్య సమస్యలు అడ్డుపడొచ్చు. వీటన్నిటినీ అధిగమించి, పలువరసను పక్కాగా చక్కదిద్దే దంత చికిత్సలు అందుబాటులోకొచ్చాయని భరోసా కల్పిస్తున్నారు వైద్యులు. వాటి గురించి తెలుసుకుందాం!

### ఖాళీగా వదిలేస్తే...

ఊడిపోయిన దంతాల స్థానంలో కొత్త దంతాలను అమర్చుకోవడం కూడా తప్పనిసరి. లేదంటే దవడలు హెచ్చుతగ్గులకు లోనై దవడ కీళ్ల మీద ఒత్తిడి పెరుగుతుంది. ఆహారం తినే సమయంలో కూడా ఇబ్బందులు తలెత్తుతాయి. కాబట్టి ఉన్న దంతాల ఆసరాతో ఖాళీలను భర్తీ చేసే సెరామిక్ లేదా జెర్కోనియం బ్రిడ్జ్‌సను అమర్చుకోవలసి ఉంటుంది. ఇంప్లాంట్ ప్రాస్థటిక్స్... సెరామిక్, జెర్కోనియం లేదా అక్రిలిక్‌లతో తయారవుతాయి. స్థోమతను బట్టి తగినదాన్ని ఎంచుకోవచ్చు. ఈ కృత్రిమ దంతాలన్నీ 10 నుంచి 20 ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా ఉంటాయి. నోట్లో అమర్చే మొత్తం పళ్ల సెట్టు (కంప్లీట్ డెంచర్స్) ఐదు నుంచి ఆరేళ్ల పాటు చెక్కుచెదరకుండా ఉంటుంది. 'వయసైపోయింది కాబట్టి, దంతాలు ఊడిపోవడం సహజమే! ఇక ఈ వయసులో కొత్త దంతాలు కట్టించుకోవలసిన అవసరం ఏముంది?' అనే నిర్లిప్తత ఎక్కువ మంది పెద్దల్లో ఉంటుంది. కొందరికి కొన్ని దంతాలు ఊడిపోయి, కొన్ని మిగిలిపోతూ ఉంటాయి. ఇంకొందరికి దంతాలన్నీ ఊడిపోయి, నోరు బోసిపోతుంది. ఇంకొందరికి దంతాల మూలాలు పుచ్చిపోతూ ఉంటాయి. ఎక్కువ మందికి దంతాలన్నీ అరిగిపోతూ ఉంటాయి. సున్నితత్వ సమస్య తీవ్రంగా ఉండి చల్లని, వేడి పదార్థాలు తీసుకున్నప్పుడు దంతాలు జివ్వుమంటూ ఉంటాయి. ఇవన్నీ తప్పనిసరిగా సరిదిద్దుకోవలసిన సమస్యలే! ఎందుకంటే.. పెద్ద వయసులో ఆరోగ్య వ్యవస్థల సామర్థ్యం ఎంతో కొంత సన్నగిల్లి ఉంటుంది. మధుమేహం, అధిక రక్తపోటు మొదలైన దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉంటాయి. అలాగే ఎముకల అరుగుదల, బలహీనతలు ఉంటాయి. ఈ సమస్యలన్నిటికీ మందులతో పాటు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవడం అవసరం. కానీ పోషకాల అవసరత ఎక్కువగా ఉండే పెద్ద వయసులోనే దంత సమస్యలు కూడా ఎక్కువవుతాయి. దాంతో ఆహారాన్ని పూర్తిగా నమిలి తినలేకపోవడం, పాక్షికంగా నమిలి మింగేయడం చేస్తూ ఉంటారు. ఫలితంగా పోషకలోపాలు తలెత్తడం, దాంతో శరీరం బలహీనపడి, ఆరోగ్య సమస్యలు తీవ్రమవడం... ఇలా మొత్తంగా ఆరోగ్యం క్షీణించే పరిస్థితి తలెత్తుతుంది. కాబట్టి పెద్దలు దంత సమస్యలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు.

### కొత్త దంతాలు ప్రయోజనకరం



పెద్దల్లో ఊడిపోయిన దంతాల స్థానంలో కొత్త దంతాలు అమర్చడం వల్ల మూడు రకాల ప్రయోజనా లుంటాయి. దంతాలు లేవనే ఆత్మన్యూనతతో నలుగురిలో కలవడానికి వెనకాడే పెద్దల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచవచ్చు. ఆహారాన్ని చక్కగా నమిలి తినగలిగే సౌలభ్యాన్ని అందించవచ్చు. దంతాల లోపంతో స్పష్టంగా మాట్లాడలేని పెద్దలకు చక్కగా మాట్లాడే సామర్థ్యాన్ని పెంచవచ్చు. ఈ మూడు ప్రయోజనాలు కీలకమైనవే! వీటితో పెద్దలు, మానసికంగా, శారీరకంగా... రెండు విధాలా కోలుకుంటారు. ఆత్మవిశ్వాసం పెరిగి, కుటుంబంతో అనుబంధాన్ని బలపరుచుకోగలుగుతారు, నలుగురితో కలవగలుగుతారు. నమిలి తినే ఇబ్బంది తొలగిపోతుంది కాబట్టి పోషకాహార లోపం సమస్య పరిష్కారమైపోయి, ఆరోగ్యం కూడా పుంజుకుంటుంది. కాబట్టి పాక్షిక దంత లోపాలు, దంతాలు, దంతాల మూలాలు పుచ్చిపోవడం లాంటి సమస్యలను రూట్ కెనాల్, ఫిల్లింగ్స్‌తో సరిదిద్దుకోవచ్చు. అలాగే దంతాలు లేని వాళ్లకు తీసి పెట్టుకోగలిగే లేదా శాశ్వతంగా అమర్చగలిగే కృత్రిమ దంతాలను ఆశ్రయించవచ్చు.

# ఎంత కావాలో చెప్పండి!

**నివగాం రీచ్‌లో ఇసుక తవ్వకాలు**

**అధికారపార్టీ నేతలకు ఒడిశా వ్యాపారుల ఆఫర్**

**సరిహద్దు రీచ్‌ల నుంచి ఇసుక అక్రమ రవాణా**

**అడ్డదారుల్లో తరలింపు.. అధిక ధరకు విక్రయాలు**

**ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్న కొందరు తమ్ముళ్లు**



మాకు ఇసుక ఇస్తే.. మీకు ఎంత కావాలో చెప్పండి. మీరు ట్రాక్టర్లలోకి ఇసుక లోడ్ చేస్తే చాలు. తరలించే బాధ్యత మేమే చూసుకుంటాం. – ఇదీ అధికారపార్టీ నేతలకు ఒడిశాకు చెందిన ఇసుక వ్యాపారుల ఇచ్చిన ఆఫర్. ముందుగా వారు ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. రోజూ ఆంధ్రాలోని సరిహద్దు రేవుల నుంచి ఇసుకను అక్రమంగా ఒడిశాకు తరలిస్తున్నారు. వారు సొమ్ము చేసుకుంటూ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారు. మెళియాపుట్టి, జనవరి 20(ఆంధ్రజ్యోతి): ఆంధ్రా–ఒడిశా సరిహద్దు ప్రాంతంలో ఇసుక దందా యథేచ్ఛగా సాగుతోంది. ఒడిశా వ్యాపారులు ముందుగా ఇక్కడి అధికారపార్టీ నేతలతో బేరసారాలు కుదుర్చుకుని ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. ఎంత డబ్బులు కావాలన్నా ఇస్తామని, ట్రాక్టర్లలో ఇసుక లోడ్ చేస్తే.. రవాణా బాధ్యత తాము చూసుకుంటామని స్పష్టం చేస్తున్నారు. కాగా వైసీపీ పాలన మాదిరి ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం.. సీనరేజ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని కూడా వదులుకుంది. నిర్ణీత ధరకు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తోంది. కాగా.. కొంతమంది అధికారపార్టీ నాయకులు మాత్రం ఇసుకరేవులను కల్పవృక్షాలుగా మార్చుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పాతపట్నం నియోజకవర్గంలో ఆకులతంపర, నివగాం వద్ద ఇసుక రీచ్‌లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కాగా.. ఈ రీచ్‌ల్లో ఇసుకను కొంతమంది ఒడిశాకు అధికంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. రీచ్‌ల వద్ద యంత్రాలతో ఇసుకలోడ్ చేసినవారికి డబ్బులు ఎర చూపి.. ఒడిశాకు రోజూ పదుల సంఖ్యలో ట్రాక్టర్లు, ట్రిప్పర్లతో అడ్డదారుల్లో అక్రమ రవాణా చేస్తున్నారు. పాతపట్నం ఆల్ ఆంధ్రా రోడ్డు నుంచి మెళియాపుట్టి మీదుగా మహేంద్రతనయ నది పక్కన దారి గుండా ఒడిశా తరలిస్తున్నారు. పాతపట్నం వద్ద పోలీసులు చెక్‌పోస్టు ఏర్పాటు చేసిన ప్రయోజనం కనిపించడం లేదు. మెళియాపుట్టి నుంచి అకరఖండి మీదుగా జంగలపాడు జంక్షన్‌కు తరలించి.. నిల్వలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఆంధ్రాలో ఇసుక ఉచితంగా దొరుకుతున్నా.. ఒడిశాలో మాత్రం ట్రిప్పర్ లోడు రూ.20వేలకు విక్రయిస్తున్నారు. ట్రాక్టర్ లోడు రూ.5,500 వరకు విక్రయిస్తూ.. జంగాలపాడు వరకూ రవాణా చేస్తున్నారు. అక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు తరలించాలంటే అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారు.

### చెక్‌పోస్టులు తప్పించుకుని..

ఇసుక అక్రమ రవాణా నియంత్రణ కోసం ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి సరిహద్దు ప్రాంతాల్లో పోలీసు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. వసుంధర, పాతపట్నం వంతెన వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పోలీసు నిఘా పెట్టారు. దీంతో అక్రమార్కులు కొత్తూరు, హిరమండలంలోని వంశధార నదుల నుంచి ఇసుక లోడ్ చేసి.. పాతపట్నం మీదుగా ఆల్ ఆంధ్రా రహదారిపై నుంచి మెళియాపుట్టి మూడురోడ్ల జంక్షన్‌కు చేరుకుంటున్నారు. అక్కడి నుంచి మహేంద్రతనయ నది పక్కదారి గుండా ఒడిశాకు ఇసుకను తరలిస్తున్నారు. ఒడిశా రిజిస్ట్రేషన్ ట్రాక్టర్ల ద్వారా అధికమొత్తంలో ఇసుక అక్రమ రవాణా సాగిస్తున్నారు. పోలీసులు, అధికారులు మరింత దృష్టి సారించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

### నిఘా ఉంచాం

ఆంధ్రా నుంచి ఒడిశాకు ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాం. అవసరమైతే మెళియాపుట్టి–బిన్నాళ రోడ్డులో ఒక చెక్‌పోస్టు ఏర్పాటు చేయటానికి తహసీల్దార్‌తో మాట్లాడాం. ఒడిశాకు ఇసుక తరలిస్తే వాహనాలు సీజ్ చేస్తాం.

## తెగుళ్లను తెలుసుకుంటుంది..

# పరిష్కారాలు చూపుతుంది..

**- చిత్రాలు పంపితే చీడపీడల గుర్తింపు**

**- కేంద్ర ప్రభుత్వ ఎన్‌పీఎస్‌ఎస్ మొబైల్‌యాప్‌తో అనేక లాభాలు**




సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతోంది.. వ్యవసాయంలోనూ ప్రస్తుతం అనేక ఆధునిక పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. ముఖ్యంగా సెల్‌ఫోన్ వచ్చాక ప్రతీది అరచేతిలోనే తెలిసిపోతోంది. పంటల రక్షణకు సస్యరక్షణ చర్యలు ఎలా చేపట్టాలో సెల్‌ఫోన్ ద్వారా తెలుసుకునేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందుకు అనుగుణంగా స్మార్ట్ ఫోన్‌లో పంటల రక్షణ చర్యలపై ఎన్‌పీఎస్‌ఎస్ అనే ఆప్ విడుదల చేసింది. వాంకిడి, : పంటలను ఆశించే చీడపీడల నివారణకు సత్వర సలహాలు, సూచనలు పొందడానికి వీలుగా కేంద్రప్రభుత్వం ఓయాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. వ్యవసాయశాఖ పరిధిలోని డైరెక్టరేట్ ఆఫ్ ప్లాంట్ ప్రొటెక్షన్, క్వారంటైన్, స్టోరేజ్ కార్యాలయం, ఐసీఏఆర్ శాస్త్రవేత్తల సహకారంతో నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టం(ఎన్‌పీఎస్‌ఎస్) పేరిట జాతీయ చీడపీడల నిఘావ్యవస్థ అనే మొబైల్‌యాప్‌ను సిద్ధం చేసింది. దీన్ని రైతుల దరికి చేర్చే బాధ్యతను కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రానికి అప్పగించారు. జిల్లాలో కొంతమంది రైతులను ఎంపిక చేసి వారికి మొబైల్‌యాప్‌పై అవగాహన కల్పిస్తున్నారు.

### - చిత్రాలు పంపితే చీడపీడల గుర్తింపు..

ఈ యాప్‌లో ప్రధానంగా మూడు విభాగాలు ఉన్నాయి. చీడపీడల గుర్తింపు విభాగం(పెస్ట్ ఐడెంటిఫికేషన్ మాడ్యుల్), చీడపీడల నిఘావిభాగం(పెస్ట్ సర్వైలెన్స్ మాడ్యుల్), సలహాల విభాగం (అడ్వైజరీ మాడ్యుల్) చీడపీడల గుర్తింపు విభాగంలో 61పంటలకు సోకే చీడపీడలు, తెగుళ్లను గుర్తించవచ్చు. రైతు నేరుగా మొబైల్ ద్వారా పురుగు లేదా తెగుళ్ల చిత్రాన్ని తీసి యాప్‌లో అప్లోడ్ చేస్తే వెంటనే పురుగు లేదా తెగులును గుర్తించి దాని లక్షణాలు, చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యల సమాచారాన్ని అందజేస్తుంది. చీడపీడల నిఘా విభాగంలో ప్రస్తుతానికి వరి, పత్తి, సోయా, మిర్చి, మొక్కజొన్న, వంగ, దానిమ్మ, ఆపిల్, అరటి, ద్రాక్ష, మామిడి, కంది, చెరకు, టమాట, మినుము, గోధుమ పంటలలో కీలకమైన పురుగులు, తెగుళ్ల ఉధృతి సమాచారాన్ని సమోదు చేయవచ్చు. రాబోయే కాలంలో మిగిలిన పంటలను కూడా చేర్చే అవకాశామున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ విభాగంలో క్వాంటిటేటివ్, క్వాలిటేటివ్ అనే రెండు భాగాలున్నాయి. క్వాంటిటేటివ్ భాగంలో ఎంపికచేసిన రైతులకు యాప్ ఐడీ, పాస్‌వర్డ్‌ను అధికారులు అందజేస్తారు. వారు మాత్రమే ఈ భాగాన్ని ఉపయోగించవచ్చు. ఇక క్వాలిటేటివ్ భాగంలో ఐడీ, పాస్‌వర్డ్ అవసరం లేకుండానే ఉపయోగించే అవకాశం ఉంటుంది. ఇక మూడోది సలహాల విభాగంలో రైతుల ఎన్‌పీపీఎస్ వెబ్‌పోర్టల్ నుంచి నిపుణుల సలహాలను చూడవచ్చు.

### ప్రయోజనాలు ఇలా..

– ఈ యాప్‌వల్ల సకాలంలో చీడపీడలను గుర్తించి నివారణకు సత్వర సమాచారాన్ని పొందవచ్చు. రైతులకు ఖర్చులు తగ్గి దిగుబడులు పెరిగి తద్వారా లాభాలు ఆర్జించే అవకాశం ఉంటుంది.

– పురుగుల వ్యాప్తిని త్వరగా కనిపెట్టి నిరోధించ వచ్చు.


– ఒక ప్రాంతంలోని ముఖ్య పంటల్లో ఉన్న చీడపీడల చారిత్రక సమాచారం నమోదు ద్వారా రాబోయే రోజుల్లో పంటల సంరక్షణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుంది. – చీడపీడలు, తెగుళ్ల సమాచారం అందుబాటులో ఉంచడం ద్వారా విధానకర్తలు వ్యవసాయరంగానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడానికి ఆస్కారం ఉంటుంది. – రైతులు సద్వినియోగం చేసుకోవాలి.. మిలింద్ కుమార్, ఏడీఏ, వాంకిడి చీడపీడల నివారణకు, సత్వర సలహాలు, సూచనలు పొందడానికి వీలుగా కేంద్రప్రభుత్వం ఎన్‌పీఎస్‌ఎస్ మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చించి. అనేకపంటలలో కీలకమైన పురుగులు, తెగుళ్ల ఉధృతి సమా చారం ఈ యాప్‌లో ఉంటుంది. రైతు నేరుగా మొబైల్ ద్వారా పురుగు లేదా తెగుళ్ల చిత్రాన్ని తీసి యాప్‌లో అప్లోడ్ చేస్తే వెంటనే గుర్తించి దాని లక్షణాలు, చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యల సమాచారాన్ని అందజేస్తుంది. రైతులు పండించే పంటల దిగుబడులు పెంచేందుకు అనుకూలమైన ఈ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

# ఢిల్లీ మరోసారి ఆప్‌కు దక్కేనా!



నాలుగోసారి ఢిల్లీ ఎన్నికల బరిలో దిగుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరోమారు సీఎం కుర్చీపై కన్నేశారు. పదకొండేండ్ల క్రితం 2013లో తొలిసారి పోటీ చేసి మెజారిటీ రాకున్నా ఆయన సీఎం అయ్యారు. అయితే, 48 రోజులు మాత్రమే అధికారంలో ఉన్నారు. ఆ తర్వాత వరుసగా 2015, 2020 ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించారు. అయితే, ఈసారి మాత్రం బీజేపీ రూపంలో ఆయనకు పెనుసవాలు ఎదురుకాబోతున్నది. ఫిబ్రవరి 5న జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం బీజేపీ అన్ని అస్త్రాలను సిద్ధం చేసుకొని పెట్టుకున్నది. 1998 డిసెంబర్‌లో ఓడిన తర్వాత బీజేపీ ఇప్పటివరకు అక్కడ అధికారంలోకి రాలేకపోయింది. పార్లమెంట్ ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధిస్తున్నా ఢిల్లీ సీఎం పీఠం మాత్రం ఆ పార్టీకి అందని ద్రాక్షగా మారింది. ఈ నేపథ్యంలో ఈసారి గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నది. 'ఆప్' ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి విశేష మద్దతు లభిస్తున్నది. ఇక, 1998–2013 మధ్య 15 ఏండ్లపాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఒక్క సీటూ గెలువలేకపోయింది. మరోవైపు, అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా విజయాలు సాధిస్తున్న 'ఆప్'కు పార్లమెంటు ఎన్నికలు మాత్రం కొరుకుడుపడటం లేదు. ఏడు స్థానాల్లో ఒక్కటంటే ఒక్క దాంట్లోనూ విజయం సాధించలేక చతికిలపడుతున్నది. గత ఎన్నికల్లో విజయం సాధించిన కేజ్రీవాల్‌ను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇబ్బందులు పెడుతూ వస్తున్నది. కేంద్రపాలిత ప్రాంతంగా ఉన్న ఢిల్లీలో అంతంత మాత్రంగానే ఉండే అధికారాలను కూడా అడ్డుకుంటున్నది. తనకు అనుకూలమైన లెఫ్టినెంట్ గవర్నర్లను నియమించుకొని అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నది. 'ఆప్'లో నంబర్ టూగా పరిగణించే ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను అవినీతి కేసులో నెలలపాటు నిర్బంధించింది. మరోవైపు ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌ను కూడా అరెస్ట్ చేసి జైలుకు పంపింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు అరెస్ట్ అయిన ఆయన 5 నెలలపాటు జైలులో గడిపారు. బెయిలుపై బయటకు వచ్చాక సెప్టెంబర్ 17న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి క్యాబినెట్‌లో కీలక సభ్యురాలు ఆతిశీ మార్లెనాకు ప్రభుత్వ పగ్గాలు అప్పగించారు. కేజ్రీవాల్‌కు అత్యంత నమ్మకస్థురాలు, విధేయురాలైన మంత్రిగా పనిచేసిన ఆమె నేతృత్వంలోని 'ఆప్' సర్కారు పాత సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే కొత్త వాటిని ప్రకటించింది. వాటిలో ముఖ్యమైనది 'ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన'. ఈ పథకం కింద అర్హులైన మహిళలకు ప్రతినెల రూ. 1000 చొప్పున అందిస్తారు. కాంగ్రెస్, బీజేపీ కూడా ఇలాంటి నగదు బదిలీ పథకాలనే పోటాపోటీగా ప్రకటించాయి. ప్రజా సంక్షేమ పథకాలతోపాటు విద్య, వైద్య రంగాల్లో పేద, దిగువ మధ్య తరగతి ప్రజలకు చేసిన మేలు కారణంగా ఈ ఎన్నికల్లో సైతం విజయంపై 'ఆప్' ధీమాగా ఉన్నది. అయితే, రాజకీయ పండితులు మాత్రం ఈ అసెంబ్లీ ఎన్నికలు పాలకపక్షమైన 'ఆప్'కు అత్యంత కఠిన పరీక్షగా మారనున్నాయని అంచనా వేస్తున్నారు. 'ఆప్' అగ్రనేతల్లో చాలామంది నిన్నమొన్నటి వరకు వివిధ అవినీతి కేసుల్లో నిర్బంధంలో ఉన్నారు. అయినా, కేజ్రీవాల్ దూకుడు, పోరాట పటిమతో ఎన్నికల ప్రచారంలో జాతీయపక్షాలైన బీజేపీ, కాంగ్రెస్ కన్నా చాలా ముందున్నట్టు కనిపిస్తున్నది. ఇప్పటికే అన్ని సీట్లకూ ఆప్ తమ అభ్యర్థులను ప్రకటించింది. 29 స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల జాబితా విడుదల చేశారు. గతంలో 15 ఏండ్లపాటు అధికారంలో ఉన్నా దేశంలోని మిగతా ప్రాంతాల్లో మాదిరిగానే హస్తినలో కూడా జనం మద్దతును కాంగ్రెస్ కోల్పోయింది. గత పదేండ్లుగా ఢిల్లీ అసెంబ్లీలో ఒక్క ఎమ్మెల్యే కూడా లేని ఈ జాతీయపక్షం గతమెంతో ఘనమనే భ్రమల నుంచి ఇంకా బయటపడటం లేదు. ఒంటరి పోరుకు భయపడుతున్న ఈ పార్టీ చివరి క్షణంలోనైనా 'ఆప్'తో పొత్తు కుదరకపోతుందా అనే ఆశతో కాలం గడుపుతున్నది. కిందటి లోక్‌సభ ఎన్నికల్లో ఆప్–కాంగ్రెస్ పొత్తు మంచి ఫలితాలు ఇవ్వకపోగా 'ఆప్'కు నష్టదాయకంగా మార్చింది. పొరుగున్న ఉన్న హరియాణాలో మాదిరిగానే ఆప్, కాంగ్రెస్ మధ్య ఢిల్లీలో పొత్తు ఉండదని కేజ్రీవాల్ ఇది వరకే ప్రకటించారు. ఈడీ, సీబీఐలను 'ఆప్' నేతలపై ఆయుధాలుగా వాడిన బీజేపీ విషయానికి వస్తే కేజ్రీవాల్ మళ్లీ అధికారంలోకి రాకుండా అన్ని ప్రయత్నాలూ చేస్తున్నది. ఒకవేళ 'ఆప్' గతంలో మాదిరిగా భారీ మెజారిటీతో గెలిచినా ఆ పార్టీ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రి కావడానికి న్యాయపరమైన చిక్కులున్నాయా? లేవా? అనే విషయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో కాస్త కోలుకుందనుకున్న కాంగ్రెస్ ఇటీవలి హరియాణా, మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో చావు దెబ్బతిన్న కారణంగా ఢిల్లీ రేసులో అసలు ఉందా? అనే అనుమానం వస్తున్నది. 'ఫిర్ లాయేంగే కేజ్రీవాల్' (కేజ్రీవాల్‌ను మళ్లీ గద్దెనెక్కిద్దాం) అనే ఆమ్ ఆద్మీ పార్టీ నినాదానికి, 'బదల్ కే రహేంగే' (పాలకపక్షాన్ని మార్చేద్దాం) అనే బీజేపీ పిలుపు మధ్య జరుగుతున్న ప్రజా సమరంలో గెలుపు ఎవరిదో వచ్చే ఫిబ్రవరి 8న జరిగే ఓట్ల లెక్కింపుతో తేలిపోతుంది.

# జీవితంలో మీకు అసలు గుండె పోటు రావొద్దంటే ఇలా చేయండి



ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వారికి మాత్రమే గుండె పోటు వచ్చేది. కానీ ఇప్పుడు చాలా చిన్న వయస్సులో ఉన్నవారు కూడా గుండె పోటు బారిన పడి ప్రాణాలను కోల్పోతున్నారు. ప్రస్తుతం గుండె పోటు అనేది కామన్ అయిపోయింది. అయితే ఇది చాప కింద నీరులా విస్తరిస్తుండడంతో ప్రతి ఒక్కరు తమ గుండె ఆరోగ్యంపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. కచ్చితంగా గుండె ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే గుండె పోటు బారిన పడతారు. అయితే కొన్ని రకాల సూచనలు పాటిస్తే గుండె పోటు రాకుండా ఉండవచ్చు. హార్ట్ ఎటాక్ రాకుండా ముందుగానే నియంత్రించవచ్చు. ఇక అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

### కొలెస్ట్రాల్ స్థాయిలు..

మీ శరీరంలో కొవ్వు స్థాయిలు ఎల్లప్పుడూ నియంత్రణలో ఉండేలా చూసుకోండి. ముఖ్యంగా కొలెస్ట్రాల్ 130 మిల్లీగ్రాముల కన్నా తక్కువ ఉండేలా చూసుకోండి. లేదంటే రక్త నాళాల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోయి రక్త సరఫరాకు ఆటంకం ఏర్పడుతుంది. దీంతో బీపీ పెరిగి హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశం ఉంటుంది. కనుక శరీరంలో ఉండే కొలెస్ట్రాల్‌పై దృష్టి పెట్టాలి. కొలెస్ట్రాల్ లెవల్స్ ఎల్లప్పుడూ నియంత్రణలో ఉండేలా చూసుకోవాలి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా కాపాడుకోవచ్చు. అదేవిధంగా మీరు తీసుకునే ఆహారంలో నూనె పదార్థాలు లేకుండా జాగ్రత్త పడండి. నూనె పదార్థాలను అధికంగా తింటే శరీరంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా పేరుకుపోతుంది. ఇది హార్ట్ ఎటాక్‌ను కలగజేస్తుంది. కనుక నూనె పదార్థాలను తీసుకోవడం తగ్గించాలి. లేదా పూర్తిగా మానేస్తే ఇంకా మంచిది. దీంతో గుండె పనితీరు మెరుగు పడుతుంది.

### ధూమపానం, మద్యపానం..

ధూమ పానం, మద్యపానం ఆరోగ్యానికి హానికరం. ఈ రెండింటి వల్ల కూడా చాలా మందికి గుండె పోటు వస్తుంది. కనుక ఈ రెండు అలవాట్లకు దూరంగా ఉండాలి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. అదేవిధంగా ప్రస్తుతం చాలా మంది నిత్యం ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. అనుక్షణం ఏదో ఒక రకంగా ఆందోళన చెందుతున్నారు. కానీ వీటిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉంటే హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు పెరుగుతాయి. కనుక వీటిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. ఇందుకు గాను మీకు ఇష్టమైన సంగీతం వినడం, పుస్తకాలను చదవడం చేయాలి. లేదా రోజూ ప్రకృతిలో కాసేపు గడిపితే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. దీంతో గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

### బీపీ..

బీపీని కూడా కంట్రోల్ లో ఉండేలా చూసుకోవాలి. సాధారణ వ్యక్తులకు బీపీ 120/80 ఉండాలి. ఇంతకన్నా ఎక్కువ లేదా తక్కువగా బీపీ ఉండడం మంచిది కాదు. ఇది హార్ట్ ఎటాక్‌లను కలగజేస్తుంది. కనుక బీపీ ఎల్లప్పుడూ నియంత్రణలో ఉండేలా జాగ్రత్త వహించాలి. అలాగే బరువును కూడా కంట్రోల్‌లో ఉంచాలి. బరువు సరిగ్గా ఉంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నియంత్రించవచ్చు. బరువును తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. దీంతో ఆరోగ్యంగా ఉండవచ్చు. అలాగే రోజూ కచ్చితంగా వ్యాయామం చేయాలి. శారీరక శ్రమ ఉండేలా చూసుకోవాలి. కనీసం 30 నిమిషాల పాటు అయినా సరే వ్యాయామం చేయాలి. ఇక ఉప్పును కూడా తక్కువగా తినాలి. ఇలా పలు సూచనలను పాటిస్తే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు.

# దుందుడుకు ట్రంప్



అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికై అతి త్వరలో పదవీ బాధ్యతలు చేపట్టబోతున్న డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రకటనలు అంతకంతకూ వివాదాస్పదం అవుతున్నాయి. దేశాల మధ్య సంబంధాల్లో ఉండే దౌత్యపరమైన గౌరవాలు, మర్యాదలు బేఖాతరుకు గురవుతున్న పోకడలు కనిపిస్తున్నాయి. ట్రంప్ ధోరణి నిజానికి మొదటి నుంచీ సంప్రదాయాలకు భిన్నంగానే ఉంటున్నది. అది ఇప్పుడు దుందుడుకు, దుస్సాహసిక వాగ్ధాటితో మరింతగా శ్రుతి మించుతున్నదని చెప్పక తప్పదు. ట్రంప్ విస్తరణవాద తరహాలో మాట్లాడుతుండటం ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నది. అమెరికా పొరుగు దేశమైన కెనడాను 51వ రాష్ట్రంగా కలిపేసుకుంటామని ట్రంప్ బాంబు పేల్చారు. కెనడాకు అమెరికా సైనికంగా, ఆర్థికంగా చాలా సాయం చేస్తున్నదనీ, అందుకు బదులుగా ఏమీ పొందడం లేదనీ అంటున్నారు. కెనడాను కలిపేసుకునేందుకు 'ఆర్థిక శక్తి'ని ఉపయోగిస్తామనీ చెప్తున్నారు. కెనడా ఉత్పత్తులపై 25 శాతం టారిఫ్ పెంచుతామనీ బెదిరిస్తున్నారు. దీనిపై కెనడాలో సహజంగానే గగ్గోలు బయలుదేరింది. ఇదిలా ఉండగానే పనామా కాలువ చార్జీలు ఎక్కువగా ఉంటున్నాయనీ, ఆ నౌకా మార్గాన్ని అమెరికా స్వాధీనం చేసుకుంటుందనీ మరో దౌత్య వివాదానికి ట్రంప్ తెరతీశారు. ట్రంప్ చేస్తున్న ప్రతిపాదనలు కొంత హాస్యాస్పదంగానూ ఉంటున్నాయి. ట్రంప్ ప్రకటనలు కొన్ని దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా గ్రీన్‌ల్యాండ్ వ్యవహారం. ప్రస్తుతం డెన్మార్క్‌లో స్వయంపాలిత ప్రాంతంగా ఉన్న ఆ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటామని ట్రంప్ ప్రకటించారు. ఇందుకు సైనికచర్య ఉపయోగించే అవకాశాన్ని కాదనలేమనీ అంటుండటమే అసలు సమస్య. యూరప్‌లో పలుకుబడి కలిగిన జర్మనీ, ఫ్రాన్స్ వంటి దేశాలు దీనిపై ప్రతికూలంగా స్పందించాయి. దేశాలు చిన్నవైనా, పెద్దవైనా పరస్పర సార్వభౌమాధికారాన్ని గౌరవించుకోవాలని జర్మనీ చాన్సలర్ హితవు చెప్పడం గమనార్హం. అమెరికా నేతృత్వంలోని సైనిక కూటమి నాటోలో జర్మనీ, ఫ్రాన్స్ కీలక సభ్య దేశాలనేది తెలిసిందే. అటు డెన్మార్క్ కూడా గ్రీన్ ల్యాండ్‌పై తుది నిర్ణయాధికారం అక్కడి ప్రజలదేనని ట్రంప్ ప్రకటనను ఖండించడం వివాదం ముదరడాన్ని సూచిస్తున్నది. నాటోలో ఉక్రెయిన్‌ను చేర్చుకునే ప్రతిపాదనలపైనా ట్రంప్ నీళ్లు చల్లారు. తన పక్కలో బల్లాన్ని రష్యా ఎందుకు అంగీకరిస్తుందని ఆయన చేసిన ప్రకటన అమెరికాలోని ఆయన సమర్థకులను సైతం విస్మయానికి గురిచేసింది. దేశాలను, ప్రాంతాలను స్వాధీనం చేసుకోవడం గురించే కాకుండా భౌగోళికంగా సుప్రసిద్ధమైన పేరు మార్పిడి మీద కూడా ట్రంప్ ప్రకటనలు చేస్తున్నారు. మెక్సికో అఖాతం పేరు అమెరికా అఖాతంగా మార్చాలని సంచలనం కలిగించారు. పరిపాలన పగ్గాలు చేపట్టక ముందే ధోరణి ఇలా ఉంటే తర్వాత ఇంకెలా ఉంటుందోనని ట్రంప్ గుబులు పుట్టిస్తున్నారు. ఇప్పటికే అనేక యుద్ధాలతో, ఘర్షణలతో ప్రపంచం కునారిల్లుతున్నది. తీవ్ర పర్యవసానాలకు దారితీసే విషయాలపై ట్రంప్ అలవోకగా ప్రకటనలు చేస్తుండటం విశ్వశాంతికి విపత్కరమని చెప్పక తప్పదు. ప్రపంచ పెద్దన్నగా వ్యవహరించాల్సిన ఏకైక అగ్రరాజ్యం ఉద్రిక్తతలకు ఆజ్యం పోయడం ఏ మాత్రం శ్రేయస్కరం కాదు.

# ఇదీ.. రేవంత్ మార్క్ ఎమర్జెన్సీ




గతం వర్తమానాన్ని, వర్తమానం భవిష్యత్తును నిర్దేశిస్తుంది అంటారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ఎమర్జెన్సీ నడుస్తున్నది. గతంలో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని చూసిన ఈ దేశం నాటి నియంతృత్వం, అరాచకత్వంపై పుంఖానుపుంఖాలుగా చర్చించుకుంటున్నది. వామ్మో.. ఇందిరమ్మ ఇంత దౌర్జన్యమా అనే వేల పుస్తకాలు, లక్షల రచనలు అచ్చయి, నాటి చరిత్రను ఇప్పటికీ సజీవంగా కండ్ల ముందు కదలాడేలా చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెస్తమన్న రోజే ఇక్కడి బుద్ధి జీవులు ఇందిరమ్మ రాజ్యపు అరాచకాలు, అమానవీయ ఘటనలను గుర్తు చేసుకున్నారు. కానీ, అదే పార్టీలో కొందరు మార్పు, ప్రజాపాలన అని రకరకాల గజకర్ణ, గోకర్ణ విద్యలతో పాటు అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వస్తూనే ఆరు గ్యారెంటీలతో పాటు స్వేచ్ఛా స్వాతంత్ర్యం అనే ఏడో గ్యారెంటీని సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తామని చెప్పారు. నిజానికి, ఆ ఆరు గ్యారెంటీలను పాతరేసి ఆయన ఇప్పుడు ఏడో గ్యారంటీపై ప్రధా న దృష్టిని కేంద్రీకరించినట్టున్నారు. ఇందిరమ్మ రాజ్యాన్ని తలదన్నే తరహాలో తన నిరంకుశ, నియంతృత్వ, అపరిపక్వ పాలనతో నయా ఎమర్జెన్సీ అనే పాలసీని తు.చ. తప్పకుండా అమలు జరిపిస్తున్నరు. వ్యక్తిగత కక్షలు, ప్రతీకారం ఉండదని ప్రమాణం చేసి పదవీ బాధ్యతలు చేపట్టిన ఏడాదిలో ఆయన ఆలోచన పోకడలు చూసి తెలంగాణ సమాజం నివ్వెరబోతున్నది. ప్రధాన ప్రతిపక్ష నేతలను వేటాడి వెంటాడి కేసుల్లో ఇరికిస్తుండటం ఒక ఎత్తయితే, నక్సలైట్లపై కాల్పులు, హత్యలు, ఆత్మహత్యలు, మానభంగాలు, ఆకలిచావులు, విద్యార్థులు విషాహార మారణ హోమాలపై, నిత్యం తల్లడిల్లుతున్న తెలంగాణపై ప్రశ్నిస్తున్న ప్రజాస్వామికవాదులపై కేసులు, నిర్బంధపు ఉచ్చు మరో ఎత్తులా పరిణమిస్తున్నది. ప్రధానంగా అధికారంలోకి వచ్చే ముందు మ్యానిఫెస్టో ద్వారా ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై మాట్లాడే ప్రతీ గొంతుకను ఏడో గ్యారెంటీని అడ్డుపెట్టి మరీ కోసేస్తున్నారు. ప్రగతిభవన్ పేరును ప్రజాభవన్‌గా మార్చి గొప్పలు చెప్పుకొంటున్న ప్రభుత్వం నేడు ప్రజాభవన్‌లోకి అం దరినీ స్వేచ్ఛగా అనుమతిస్తున్నదా? ఓ జిల్లా నుంచి ఎవ్వరైనా సచివాలయం వస్తే పోలీస్ నిర్బంధం లేకుండా స్వేచ్ఛగా అనుమతించే పరిస్థితి ఉన్నదా..? సచివాలయం 6వ అంతస్థులోకి కంచెలెందుకే సారు. సీఎంను ఓ సామాన్యుడు గానీ, ఎమ్మెల్యే గానీ అనుమతి లేకుండా కలిసే పరిస్థితి ఉన్నదా%? % ఇలాంటి స్వీయ ప్రశ్నలకు రేవంత్‌రెడ్డి నుంచి సమాధానం రావాలి. ధర్నా చౌక్ నిషేధం ఎత్తివేశామనీ, అదే ఓ పెద్ద విశాలమైన ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని నమ్మబలుకుతున్నారు. కానీ, నిజానికి ధర్నాచౌక్ ఎప్పుడూ నిషేధంలో లేదు. స్వయంగా సీఎం హోదాలో కేంద్రంపై కేసీఆర్ నిరసనకు దిగింది ధర్నా చౌక్ వద్దే. కేసీఆర్ సర్కార్‌లో నిత్యం ధర్నాచౌక్ ఓ ప్రజాస్వామ్య వేదికగా ఉండేది. కానీ, ఇప్పుడు ఏడాదిలో పోలీసు రాజ్యమే నడుస్తున్నది. ఇవాళ ధర్నాచౌక్‌లో ధర్నాలు చేద్దామని దరఖాస్తు చేస్తే సవాలక్ష ఆంక్షలు. ఇటీవల బీసీల కోసం భారత జాగృతి ఆధ్వర్యంలో ధర్నా కోసం దరఖాస్తు చేస్తే కోర్టు మెట్లెక్కాల్సిన దుస్థితి. పౌరహక్కుల సంఘం యాభై ఏండ్ల మహాసభల సందర్భంగా గత మార్చిలో ఊరేగింపు జరపడానికి అనుమతి ఇవ్వలేదు. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో జనవరి 13న అంతర్జాతీయ పాలస్తీనా సంఘీభావ ప్రదర్శన రోజున, ట్యాంక్‌బండ్ మీద మఖ్దూం విగ్రహం దగ్గర ప్రదర్శన జరుపబోతే విపరీతంగా పోలీసులను మోహరించి విద్యార్థి యువజనులను అరెస్టు చేశారు. భువనగిరిలో హైస్కూలు విద్యార్థినులు భవ్య, వైష్ణవిల అనుమానాస్పద మరణాలపై సరైన దర్యాప్తు కోరుతూ చైతన్య మహిళా సంఘం ధర్నా తలపెడితే పోలీసులు దాన్ని విచ్ఛిన్నం చేశారు. హైదరాబాద్ గాంధీనగర్‌లో గ్రూపు పరీక్షలకు తయారవుతున్న ఒక నిరుద్యోగ యువతి ఆత్మహత్య చేసుకుంటే, అక్కడ చేరిన నిరుద్యోగులు ఆందోళనకు దిగకుండా చెదరగొట్టారు. హైదరాబాద్ శివార్లలో ఒక చర్చిని మతోన్మాదులు ధ్వంసం చేసిన ఘటనలో సమస్యను పరిష్కరించకపోగా, తమ సమస్యలు చెప్పుకోవడానికి ప్రయత్నించిన బాధితులనే అడ్డుకున్నారు. ఏడాదిలో ఆధిపత్య శక్తులకు వ్యతిరేకంగా వార్తలు రాసినందుకు జర్నలిస్టుల మీద దాడుల వార్తలు వస్తూనే ఉన్నాయి. శాసనసభలో మీడియా పాయింట్ దగ్గర ప్రతిపక్ష సభ్యులు మాట్లాడకుండా అడ్డుకున్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి పోలీసుస్టేషన్‌లో గిరిజన యువకుడి లాకప్‌డెత్ జరిగింది. ఏడాదిలోనే మంత్రి సీతక్క ఇలాఖాలోనే మూడు ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఇక ఎన్ఐఏ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు, పొరుగు రాష్ట్రాల పోలీసుల సోదాలు, దాడులు, మనుషులను ఎత్తుకుపోవడం నిత్యకృత్యమవుతున్నాయి. జైలు నిర్బంధంలో ఉన్న లగచర్ల రైతులకు బేడీలు, ఫార్మా కంపెనీల పేరుతో భూములను లాక్కోవడం వంటి ఘటనలూ సహజమైపోతున్నాయి. ఇక తన పాలనలో రాష్ట్రం పూర్తిగా నేరమయమైపోయిందనడానికి తాజాగా తెలంగాణ డీజీపీ జితేందర్‌రెడ్డి విడుదల చేసి వార్షిక క్రైం రేట్ లెక్క లే నిదర్శనం. 2,945 అత్యాచారాలు, 241 హత్యలు, 379 ఆత్మహత్యలతో ఓవరాల్ క్రైం రేటు దాదాపు 10 % పెరిగింది. గతేడాది 2,13, 121 కేసులు నమోదైతే, 2024లో 2,34,158 కేసులు నమోదయ్యాయి. ఇక సైబర్ క్రైం గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయింది. వీటన్నింటిపై అజమాయిషీగా నిర్వహించాల్సిన ప్రభుత్వం చేష్టలుడిగి వ్యవహరిస్తూ కేవలం ప్రధాన ప్రతిపక్ష నేతలనే టార్గెట్ చేస్తున్నది. పదే పదే ఇందిరమ్మ రాజ్యం అంటున్న ఈ సర్కారులో పోలీస్ రాజ్యమే నడుస్తున్నది. ఆరు గ్యారెంటీలపై ప్రశ్నిస్తున్న ప్రధాన ప్రతిపక్ష నేతలను సీఎం రేవంత్ టార్గెట్ చేసి కేసుల్లో ఇరికిస్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై 10 కేసులు నమోదు చేసి అరెస్ట్ సాకుల కోసం అనేక రకాలుగా రంధ్రాన్వేషణ సాగిస్తున్నారు. కేసీఆర్‌పై రాజకీయ కక్ష పెంచుకొని రాజకీయాలను పూర్తిగా ప్రతీకారాత్మకంగా మార్చేయడం గమనార్హం. బీఆర్ఎస్ సీనియర్ నేత, ఫైర్ బ్రాండ్ హరీశ్‌రావు గొంతు నొక్కే ప్రయత్నం అడుగడుగునా జరుగుతున్నది. ఆయనపై ఆరు కేసులు నమోదు చేసి రాక్షసానందం పొందుతున్నారు. సిద్దిపేటలో బీఆర్ఎస్ ఆఫీస్‌పై దాడి చేయడమే కాకుండా, ఎక్కడ ఏ ఘటన జరిగినా, ఎవ్వరే కేసుల్లో ఇరుకున్నా హరీశ్‌నే రోజూ గృహ నిర్బంధం చేయడం పరిపాటిగా మారింది. సీఎం రేవంత్ తన పాలనా కాలమంతా కేటీఆర్ అరెస్ట్, హరీశ్‌పై కేసులు, మాజీ సీఎం కేసీఆర్ పై విచారణలకే కేటాయిస్తుండటం తెలంగాణ సమాజం నిశితంగా గమనిస్తున్నది. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సహా ఎర్రోళ్ల శ్రీనివాస్ వంటి ఉద్యమకారులపై కావాలని కేసులు పెట్టి సెలవు రోజుల్లో అరెస్టు చేస్తూ సీఎం వికృత ఆనందాన్ని పొందుతున్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఏ వర్గమూ సంతోషంగా లేదనడానికి అనేక ఉదాహరణలున్నాయి. రైతులను ఈ సర్కారు మోసం చేసిందనడానికి రైతు రుణమాఫీ, రైతు భరోసాలే ప్రత్యక్ష ఉదాహరణలు. కేసీఆర్ సర్కారు ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు దేశవ్యాప్తంగా ఒక రోల్ మాడల్‌గా నిలిచింది. దీని పేరును రైతు భరోసాగా మార్చి ఏడాదికి 10 వేలు కాకుండా 15 వేలు ఇస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలందరూ ప్రజల దగ్గరకు వెళ్లి పదే పదే చెప్పారు. వరంగల్‌లో జరిపిన భారీ బహిరంగ సభలో రైతు డిక్లరేషన్ పేరిట 15 వేలు ఇస్తామని రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రాహుల్‌గాంధీ మాత్రమే కాదు, ప్రియాంకాగాంధీ, మల్లికార్జున ఖర్గే వంటివారు కూడా పాల్గొన్న ప్రతి సభలో రూ.15 వేలు ఇస్తామని చెప్తూనే వచ్చారు. ఇక ప్రగల్భాల రేవంత్‌రెడ్డి అయితే 'కేసీఆర్ ఇచ్చే ముష్టి 10 వేలు ఎందుకు? మా ప్రభుత్వం రాగానే ఎకరాకు 15 వేలు ఇస్తామని' ఊరూరా తిరిగారు. రాహుల్‌గాంధీ సహా కాంగ్రెస్ అగ్రనేతలందరూ చెప్తున్నారు కాబట్టి అమలు చేస్తారని ప్రజలు అమాయకంగా వీరి మాటలు నమ్మారు. దగా చేయటం కాంగ్రెస్ డీఎన్ఏలో ఉన్నదనే విషయాన్ని తెలంగాణ రైతాంగం మర్చిపోయింది. ఎన్నికలు అయిన తర్వాత వాయిదాల పర్వం ప్రారంభమైంది. సోనియాగాంధీ పుట్టినరోజుకు కానుకగా ఇస్తామన్నారు. రాష్ట్రానికి అప్పులు ఉన్నాయి కాబట్టి తర్వాత ఇస్తామన్నారు. వాయిదాలు వేసి వేసి ఇప్పుడు రూ.15 వేలు కాదు, రూ.12 వేలు మాత్రమే ఇస్తామని రేవంత్‌రెడ్డి సర్కారు నిసిగ్గుగా ప్రకటించింది. అది కూడా వ్యవసాయయోగ్యమైన భూములకు అని కొందరు మంత్రులు బహిరంగంగా చెప్తున్నారు. కానీ, వ్యవసాయ యోగ్యమైన భూములంటే ఏమిటో చెప్పటం లేదు. అంతేకాదు, సాధారణంగా రైతులకు వానకాలం నాట్లకు పెట్టుబడులు అవసరమవుతాయి. ఆ సమయంలో ప్రభుత్వం భరోసా ఇవ్వకుండా రూ.11 వేల కోట్లు ఎగ్గొట్టింది. ఇప్పుడు యాసంగిలో షరతులతో కూడిన పంపిణీ చేస్తానంటున్నది. తెగించి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకునేందుకు కాంగ్రెస్ కబంధహస్తాల నుంచి బయటపడేవరకు ఎత్తిన పిడికిలి దించకుండా కాంగ్రెస్ పోకడలపై యుద్ధానికి సిద్ధం కావాలి. తెలంగాణ మట్టి బిడ్డలకు తెలంగాణ తల్లి ఉగ్గుపాలతోనే ప్రశ్నించడం నేర్పింది. ప్రపంచంలో ఎన్నో విప్లవ సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహిస్తుంది నేటికీ తెలంగాణ బిడ్డలే. వర్గ పోరాటమైనా, వర్ణ పోరాటమైనా భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ప్రపంచంలోనే పోరాటం చేసిన చరిత్ర తెలంగాణకున్నది. ఇట్లా కొట్లాడిన తెలంగాణ బిడ్డలను ప్రశ్నిస్తే అరెస్టు చేస్తా, ప్రశ్నిస్తే జైలుకు పంపిస్తా అంటే తెలంగాణ సమాజం ఎన్నిసార్లు జైలుకెళ్లడానికైనా, ఎన్నిసార్లు కేసులు ఎదుర్కోవడానికైనా సిద్ధంగా ఉన్నదని తెలుసుకోవాలి తెలంగాణ సర్కారు పెద్దలు. ప్రజా పరిపాలన అని చెప్పి ఈ రోజు తెలంగాణలో రేవంత్ ఎమర్జెన్సీ నడుస్తున్నది. నాడు దేశంలో ఇందిరమ్మ ఎమర్జెన్సీ, నేడు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ.. బుద్ధిజీవులు, శ్రమజీవులు, శ్రామికులు, విద్యార్థులు, యువకులు ప్రశ్నించాల్సిన మోకా వచ్చింది.

# మరణం మరింత దూరం

**క్రయోప్రిజర్వేషన్ వ్యవస్థ అభివృద్ధి**

**ప్రాణాంతక వ్యాధులు ఉన్న వారిని ఇందులో సంరక్షించే అవకాశం**



ప్రాణాంతక వ్యాధుల బారిన పడ్డ వారి ఆయుష్షు పెంచేందుకు ఉపయోగపడే ప్రపంచంలోని మొదటి క్రయోప్రిజర్వేషన్ వ్యవస్థను శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఏఐ శాస్త్రవేత్త, యాంటీ ఏజింగ్ పరిశోధకుడు డాక్టర్ అలెక్స్ ఝూవోరోన్కోవ్, మాలిక్యూలర్ బయాలజిస్ట్ హాషేమ్ అల్ ఘైలి కలిసి 'టైమ్‌షిఫ్ట్' పేరుతో ఈ వ్యవస్థను అభివృద్ధి చేశారు. ప్రాణాంతక వ్యా ధుల బారిన పడ్డ వారిని ఈ క్రయోప్యాడ్‌లలో పెడితే వారి ఆరోగ్యం మరింత క్షీణించకుండా చూడొచ్చని, వారి న్యూరోడీజెనరేటీవ్ వ్యాధులు, క్యాన్సర్ల అభివృద్ధిని తగ్గించవచ్చని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. కొన్నేండ్ల పాటు మనుషులను వీటిల్లో పెట్టవచ్చని, తద్వారా వారికి అందించాల్సిన చికిత్సను అభివృద్ధి చేసేందుకు పరిశోధకులకు సమయం లభిస్తుందని తెలిపారు. ఈ క్రయోప్యాడ్‌లలో –196 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుంది. ఇంత తక్కువ ఉష్ణోగ్రతలో మంచు ఏర్పడకుండా కొన్ని గ్యాస్‌లను, క్రయోప్రొటెక్టన్స్‌లను వాడతారు. సాధారణంగా మృతదేహాన్ని ఎక్కువకాలం భద్రపరచడానికి ఇలా తక్కువ ఉష్ణోగ్రతల్లో భద్రపరుస్తారు. తాము మొదటిసారి జీవించి ఉన్న మనుషులను కాపాడేందుకు ఈ క్రయోప్యాడ్‌లను తయారుచేసినట్టు శాస్త్రవేత్తలు చెప్పారు. మనిషి ఈ ప్యాడ్‌లో ఉన్నప్పుడు వారి సన్నిహితులు మాట్లాడటానికి ఒక ఏఐ ఆధారిత అవతార్‌ను సైతం తయారు చేస్తామని తెలిపారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710